RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 09 అక్టోబర్ 2025 గురువారం పేజీలు:12 వెల రూ.2.00

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఎఐసీసీ ప్రకటించింది.గత కొన్ని రోజులుగా పలువురి పేర్లు ప్రచారంలో ఉన్న అదృష్టం మాత్రం నవిన్ యాదవ్‌ని వరించింది.బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే దివంగత శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ సతీమణి సునితను తమ అభ్యర్థిగా ప్రకటించింది.టీడీపీ ఎంఐఎంలు పోటీలో ఉండవని ప్రచారం.బీజేపీ అభ్యర్థి ఎవరని ఎదురు చుస్తూన్నారు

## జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలి.

### ఎంసీఎంసీ, మీడియా కేంద్రంను ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

వార్తా 2 లో





### బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి

వార్తా 2 లో

పదవి విరమణ మహోత్సవము

యెదుగని అంజయ్య గారు



గత 43 సంవత్సరముల నుండి ఉద్యోగం చేసి పదవి విరమణ చేయుచున్న వారికి ఇవే మా పదవి విరమణ మరియు జన్మదిన హృదయపూర్వక

శుభాకాంక్షలు

ఇట్లు

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

ప్రజాబలం

09 అక్టోబర్ 2025 గురువారం

# భారత్ వైపు చూస్తున్న ప్రొఫెషనల్స్

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ డోనల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం అక్కడ ఉంటున్న నిపుణులైన భారతీయుల్ని వెనక్కి తీసుకురావచ్చన్న ఆలోచనను ఇక్కడి పాలకుల్లో కల్పించింది.విదేశాల్లో ఉంటున్న భారతీయులు స్వదేశానికి వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండే అధికారి ఒకరు చెప్పారు.హెచ్1బీ వీసాలు అమెరికాకు ఉపయోగపడతాయని, వాటి దరఖాస్తు ఫీజు పెంచడం వల్ల అంతర్జాతీయ ప్రతిభను భారతదేశంవైపు ఆకర్షించే అవకాశం ఏర్పడుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యుడొకరు చెప్పారు.30 ఏళ్లుగా టెక్నాలజీ, మెడికల్, ఇతర ఇన్నోవేటివ్ రంగాలలో భారత్ నుంచి వలస వెళ్లిన అత్యంత ప్రతిభావంతులైన నిపుణులను రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ ద్వారా తిరిగి రప్పించాల్సిన సమయం ఆసన్నమైంది.అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో వలసదారులు, ముఖ్యంగా భారతీయులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు ప్రవాసులను ఈ దిశగా ఆలోచించేలా చేస్తోందని చెప్పడానికి కొన్ని సంఘటనలు ఉన్నాయి.అయితే లక్షల మందిని బెల్లేవ్ నుంచి బెంగళూరు తీసుకురావడం చెప్పినంత తేలిక్కాదని కొంతమంది నిపుణులు అన్నారు.అమెరికా తర్వాత.. యూరప్, ఆస్ట్రేలియాలోనూ భారతీయులకు నిరసనలు ఎందుకు ఎదురవుతున్నాయి?20 ఏళ్ల కిందట అమెరికాలో స్థిరపడిన కొంతమంది భారతీయుల్లో నితిన్ హాసన్ ఒకరు. గతేడాది ఆయన బెంగళూరు రావాలని హఠాత్తుగా నిర్ణయం తీసుకున్నారు.అయితే అదంత తేలికైన నిర్ణయం కాదు. ఎందుకంటే, మెటాలో లక్షల రూపాయల జీతాన్ని వదులుకుని భారత్‌లో అనిశ్చితిలో ఉన్న స్టార్టప్‌ల రంగంలోకి వెళ్లాలని తీసుకున్న నిర్ణయమది.సొంతంగా ఏదో ఒకటి చేయాలని అనుకునేవాడిని. అయితే వలసదారుడిగా అమెరికాలో అందుకు నాకున్న స్వేచ్ఛ చాలా తక్కువ" అని ఆయన చెప్పారు.ఆయన భారత్ తిరిగొచ్చిన తర్వాత రెండు స్టార్టప్‌లు ప్రారంభించారు. ఇందులో అమెరికాలో స్థిరపడిన భారతీయులు "స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే భావోద్వేగ, ఆర్థిక, వృత్తిపరమైన సవాళ్లను అధిగమించడంలో సాయపడే బీ2ఐ (బ్యాక్2 ఇండియా) అనే ప్లాట్‌ఫామ్ కూడా ఉంది.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక వలసదారులతో వ్యవహరిస్తున్న తీరు చూసి, అమెరికా వెళ్లాలని భావిస్తున్న అనేకమంది తమకు ఫోన్ చేస్తున్నారని, హెచ్1బీ గొడవల వల్ల ఇది ఇంకా పెరగవచ్చని ఆయన బీబీసీతో చెప్పారు.తమకు ఇకపై గ్రీన్ కార్డు రాకపోవచ్చని అనేకమంది నిపుణులు భావిస్తున్నారు. బ్యాక్2 ఇండియాను సంప్రదిస్తున్న వారి సంఖ్య పెరిగింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడైన తర్వాత మాకు వచ్చే కాల్స్ మూడురెట్లు పెరిగాయి. గత 6 నెలల్లో 200 మందికి పైగా ఎన్ఆర్ఐలు, తిరిగి రావడానికి ఉన్న అవకాశాల గురించి అడిగారు" అని హసన్ చెప్పారు.అమెరికా యూనివర్సిటీల్లో భారతీయ ప్రతిభావంతుల కోసం వెదుకుతున్న వాళ్లు ఈ మార్పు నిజమేనంటున్నారు."ఐవీ లీగ్ యూనివర్సిటీల్లో చదువుతూ, చదువు పూర్తైన తర్వాత ఇండియా వెళ్లిపోవాలని భావిస్తున్న విద్యార్థుల సంఖ్య ఈ సీజన్‌లో 30శాతం పెరిగింది" అని బీడీఓ ఎగ్జిక్యూటివ్ సెర్చ్ సీఈఓ శివానీ దేశాయ్ చెప్పారు.ఈ అనిశ్చితి భారత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అమెరికాలో తమ కెరీర్ గురించి తీవ్రంగా ఆలోచించేలా చేస్తోందని ఆమె అన్నారు."అనేకమంది ఇప్పటికే ఇక్కడ స్థిరపడినప్పటికీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర సీనియర్ మేనేజర్లు భారత్‌కు వెళ్లిపోవడాన్ని సీరియస్‌గా ఆప్షన్‌గా భావిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది" అని దేశాయ్ చెప్పారు.భారత్‌లోని బహుళజాతి కంపెనీల రిమోట్ కార్యాలయాలు లేదా గ్లోబల్ కేపబలిటీ సెంటర్లు (జీసీసీ) పెరిగాయి. ఈ సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉండటం కూడా సొంత దేశానికి వెళ్లాలనుకునే భారతీయుల ఆలోచనకు బలం చేకూరుస్తోంది.టెక్ నిపుణులకు అమెరికా ద్వారాలు మూస్తే, ఈ కార్యాలయాలు అలాంటి నిపుణులకు కేంద్రంగా మారవచ్చు. దీని వల్ల జీసీసీలు ప్రతిభావంతులకు మరింత ఆకర్షణీయంగా మారతాయని అస్సెట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ తెలిపింది.అమెరికాకు వలస వెళ్లిన మేథో సంపత్తిని తిరిగి తీసుకు రావడానికి ప్రభుత్వం వైపు నుంచి సీరియస్‌గా ప్రయత్నం జరగాలని, అయితే ప్రస్తుతం అది కనిపించడం లేదని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మీడియా సలహాదారుగా పని చేసిన సంజయ్ బారు చెప్పారు."తాను వెనక్కి రప్పించాలని భావిస్తున్న అగ్రశ్రేణి శాస్త్రవేత్తలు, నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను విదేశాలకు వెళ్లి గుర్తించాలి. ఈ ప్రయత్నం ప్రభుత్వంలో ఉన్నత స్థాయి నుంచి జరగాలి" అన్నారు.అంతరిక్షం, అణు సాంకేతికతవంటి రంగాలలోని ప్రతిభావంతుల్ని స్వదేశానికి తీసుకురావడానికీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేయడానికీ భారత తొలి ప్రధాని నెహ్రూ ఆ రోజుల్లో ఇలాగే చేశారని సంజయ్ బారు గుర్తు చేశారు.ఇక్కడి ప్రతికూలతలు అంటే చట్టపరమైన నిబంధనలు, అధికార యంత్రాంగపు నిర్లక్ష్య వైఖరి, వ్యాపారానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించకపోవడం వంటివి దశాబ్దాలుగా సంపన్నులు, అధిక సంపాదన కలిగిన భారతీయులు వలస వెళ్లి పోవడానికి ప్రధానమైన కారణాలు.2020 నుంచి దాదాపు 5 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు పౌరసత్వం వదులుకోవడం, ఇతర దేశాలలో స్థిరపడుతున్న మిలియనీర్లు అధికంగా ఉన్న టాప్ 5 దేశాలలో భారత్ కూడా ఒకటి.విదేశాల్లో ఉన్న భారతీయులను తిరిగి తీసుకు వచ్చే విషయంలో ప్రభుత్వం నిజంగా సీరియస్‌గా ఉంటే, అనేక అడ్డంకులను తొలగించాలని హాసన్ అన్నారు.ఇందులో సరళమైన పన్నుల విధానం, స్పెషల్ స్టార్టప్ వీసాలవంటి ప్రోత్సాహకాలతోపాటు, మౌలిక సదుపాయాలు, పెరిగిపోతున్న పట్టణ రద్దీ వంటి సమస్యలను కూడా పరిష్కరించాల్సి ఉంటుంది.అంటే దీని అర్థం, మేధావులు, విద్యావంతులు ఎదగడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించాలని."వారి సొంత దేశంలో పరిశోధన, అభివృద్ధిని మెరుగుపరచడం, విద్యలో స్థాయిని పెంచడం కూడా ఇందులో భాగంగా ఉండాలి" అని సంజయ్ బారు అన్నారు.ఎందుకంటే, గత 50 ఏళ్లలో భారతీయ ప్రతిభను అమెరికాకు ఇంతగా ఆకర్షించిన అంశాలు ఇవే.

# అడ్లూరికి వ్యతిగతంగా క్షమాపణ చెబుతున్నా మంత్రి పొన్నం



హైదరాబాద్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల భేటీ ముగిసింది. పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ చొరవతో మంత్రులు మధ్య వివాదానికి తెరపడింది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,ఇతర ముఖ్య నేతలు మంత్రుల మధ్య సయోధ్య కుదిర్చారు. ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,కవ్వంపల్లి సత్యనారాయణ,శివసేన రెడ్డి ,సంపత్ కుమార్, అనిల్ ,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ లో పుట్టి పెరిగిన వ్యక్తిగా నేను , మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాకు పార్టీ సంక్షేమం తప్ప ఎటువంటి దురుద్దేశం లేదు. నేను ఆ మాట అనకపోయినా పత్రికల్లో వచ్చిన దాని ప్రకారం ఆయన బాధ పడిన దానికి నేను క్షమాపణలు కోరుతున్న. నాకు అలాంటి ఆలోచన లేదు.. నేను ఆ ఒరవడి లో పెరగలేదు. కాంగ్రెస్ పార్టీ నాకు ఆ సంస్కృతి నేర్పలేదు. సామాజిక న్యాయానికి పోరాడే సందర్భంలో వ్యక్తిగత అంశాలు పక్కన ఉంచి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో బలహీనవర్గాల బిడ్డగా ఈరోజు రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాహుల్ గాంధీ సూచన మేరకు 42 శాతం రిజర్వేషన్లకు పోరాటం జరుగుతుందని అన్నారు.

మేమంత్న ఐక్యంగా భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పని చేస్తాం. లక్ష్మణ్ కి వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్న.. కరీంనగర్ లో మాదిగ సామాజిక వర్గం మేమంతా కలిసి పెరిగాం. ఆ అపోహ ఉండవద్దని విజ్ఞప్తి చేస్తున్ననని అన్నారు.

# బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన నిర్మలా జగ్గారెడ్డి





**సంగా రెడ్డి అక్టోబర్ 8 ప్రజాబలం ప్రతినిధి**బీఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ (ఐ బి) నుండి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ రోడ్డు పనులను తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి పేరిశీలించారు..సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన జగ్గారెడ్డి గారు రోడ్డు పనులు ఆలస్యం పై అసహనం వెక్తం చేయడం జరిగింది పనుల జాప్యానికి కారణాలను హెచ్ఎండిఏ అధికారులను అడిగి తెలుసుకున్నారు .రోడ్డుకు ఇరువైపులా చెట్లు కరెంటు స్తంభాలు వల్ల రోడ్డు పనులు జాప్యం జరుగుతుంది అన్నారు డిప్యూటీ ఇంజినీర్ ఎలక్ట్రిసిటీ ఫారెస్ట్ అధికారులను స్వయంగా పరిశీలనకు తీసుకెళ్లి తగు సూచనలు చేయడం జరిగింది పనులు వేగంగా చేయాలని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు బై పాస్ రోడ్డు లో నాలుగు జంక్షన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ వెంకన్న,ఎలక్ట్రిసిటీ ఆడిఈ లక్ష్మన్, ఆర్ అండ్ బి డిఈ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ డి ఈ రఘు ఫారెస్ట్ అధికారులు, నియోజకవర్గ ఇంచార్జి జూలకంటి ఆంజనేయులు,సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి,నాయకులు తోపాజి అనంత కిషన్,కూన సంతోష్,షఫీ, కిరణ్ గౌడ్, మహేష్, వెంకట్రాజు, ఉదయభాస్కర్,విక్రాంత్ శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సు ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలి



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 8** ఆర్టీసి బస్సు ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను తగ్గించే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడతామని పేర్కొన్నారు. చార్జీల పెంపును నిరసిస్తూ ఈ నెల 9 వ తేదీన నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులలో ఆర్టీసి క్రాస్ రోడ్ లోని బస్ భవన్ కు చేరుకొని వినతిపత్రం అందజేయనున్నట్లు వివరించారు.

రెతి ఫైల్ బస్టాండ్ నుండి తలసాని

ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ఉదయం 10.00 గంటలకు సికింద్రాబాద్ లోని రెతిఫైల్ బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్సులో బస్ భవన్ వరకు వెళతారు. అక్కడ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ %KTR%, మాజీమంత్రి హరీష్ రావు లతో కలిసి నగరానికి చెందిన ఎమ్మెల్యేలు ఆర్టీసీ %వీణ% కి వినతిపత్రం అందజేస్తారు.

# జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలి.

ఎంసీఎంసీ, మీడియా కేంద్రంను ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

హైదరాబాద్, అక్టోబర్ 08, 2025:జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలనీ జిల్లా ఎన్నికల అధికారి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సీపీఆర్వో విభాగంలో ఎంసీఎంసీ, మీడియా కేంద్రంను జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రారంభించారు.

ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్, సోషల్ మీడియా, ఈ %-% పేపర్, రేడియో, ఇతర ఆన్‌లైన్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ప్రకటనలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండే ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతి తీసుకోవాలనీ జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.ప్రింట్ మీడియాలో ప్రకటనలకు సంబంధించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ప్రచార ప్రకటనల కోసం ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరి అన్నారు.

రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్ లు ప్రకటనల కోసం ఎంసీఎంసీకీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ప్రింటింగ్ ప్రెస్ ప్రింట్ చేసిన కరపత్రాలపై పబ్లిషర్ పేరు, అడ్రస్, హ్యాండ్ బిల్ ఇతర పత్రాలు ముద్రించిన సందర్భంలో తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.

మీడియా కేంద్రం ద్వారా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం మీడియా ప్రతినిధులకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిఆర్ఓ విభాగం అధికారులకు సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారి చైర్మన్ గా ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు

జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ఈ కమిటీకి చైర్మన్ గా , జిహెచ్ఎంసి ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం మెంబర్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు.

సికింద్రాబాద్ ఆర్డిఓ, జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.సాయి రామ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఇంజనీర్ (ఐటి వింగ్ %-% సోషల్ మీడియా) నర్సింగ్‌రావు, హైదరాబాద్ పిఐబి డిప్యూటీ డైరెక్టర్ మనసా కృష్ణ కాంత్ , ఇండియన్ ఎక్స్‌ప్రెస్ డైలీ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ బచంజీత్ సింగ్ లు కమిటీలో సభ్యులు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎంసీఎంసీ కమిటీ, ఎన్నికల సమయంలో ప్రచార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే వార్తలు, ప్రకటనలు, చెల్లింపు వార్తలపై పర్యవేక్షణ చేయనుంది.

ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, విజిలెన్స్ ఎఎస్పీ, ఎంసీసి నోడల్ అధికారి నరసింహా రెడ్డి,పిఆర్ఓ మామిండ్ల దశరథం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

సిద్దిపేటజిల్లాలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగాఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ, డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# ఏకపక్ష నిర్ణయాలేనా
# ఏమైంద సమన్వయ కమిటీ..

విజయవాడ, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్ లో 2024 శాసనసభ ఎన్నికలకు మూడు పార్టీలు కలసి పోటీ చేశాయి. టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి గత ఎన్నికల్లో బరిలోకి దిగి 164 అసెంబ్లీ స్థానాలను దక్కించుకున్నాయి. కూటమి ఏర్పడిన తర్వాత మూడు పార్టీల అగ్ర నేతలు కలసి ఒక నిర్ణయానికి వచ్చారు. ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని అందులో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ చేశాయి. రాష్ట్ర స్థాయిలో ఒక సమన్వయ కమిటీని కూడా మూడు పార్టీలు కలిసి ఏర్పాటు చేశాయి. మూడు పార్టీల నుంచి ముఖ్యమైన ఇద్దరు నేతల చొప్పున రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. అయితే ఎన్నికలకు ముందు మాత్రమే ఈ సమన్వయ కమిటీ పనిచేసింది. ఎన్నికల ముందు వరకే.... ఎన్నికల సమయంలో పొత్తులు, వివాదాలు, సీట్లు రాకపోవడంతో అలకలు వంటి వాటిపై ఈ సమన్వయ కమిటీ దృష్టి పెట్టి జిల్లాల వారీగా పర్యటించి వాటిని సమర్ధవంతంగా విభేదాలను అణిచివేయగలిగింది. అందుకే టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతల నుంచి ద్వితీయ శ్రేణి నాయకుల వరకూ కలసి కట్టుగా పనిచేసి పార్టీల అభ్యర్థులు విజయం సాధించడానికి సమన్వయ కమిటీ దోహదపడింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కూడా ఒక నిర్ణయం తీసుకున్నారు. కూటమి అధికారంలోకి వస్తే ఇతర పార్టీల నుంచి ఎవరినైనా చేర్చుకోవాలనుకుంటే అందులో సమన్వయ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా అనుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం మూడు పార్టీలు సమన్వయ కమిటీ విషయమే మర్చిపోయారు. దీనివల్ల మూడు పార్టీల్లో నియోజకవర్గ స్థాయిలో విభేదాలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ మాదిరిగానే జిల్లా స్థాయులోనూ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్న కూటమి నిర్ణయం కార్య రూపం దాల్చలేదు. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారయ్యారు. కేవలం ఇన్ ఛార్జుల మంత్రులు మాత్రమే నేతల మధ్య విభేదాలను పరిష్కరించాల్సి వస్తుంది. అయితే ఇది సరిపోదని, జిల్లా స్థాయిలో మూడు పార్టీలతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీని కూడా యాక్టివ్ చేయాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు తమ గెలుపునకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలకే పదవులు, కాంట్రాక్టులు దక్కేలా చూస్తుండటంతో మిగిలిన రెండు పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి కమిటీని యాక్టివ్ చేయడంతో పాటు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వినిపిస్తుంది. జనసేన పార్టీతో సమన్వయం కోసం తెలుగుదేశం పార్టీ ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే అచ్చన్నాయుడు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ్యులుగా నియమితులయ్యారు. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు జనసేన, టీడీపీ మధ్య సమన్వయం కోసం ఈ కమిటీ పని చేస్తుందని నాడు తెలిపింది. జనసేన నుంచి కూడా నాదెండ్ల మనోహర్ తో పాటు మరికొందరి నేతలు నియమించారు. ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించినా ఎన్నికలు, పొత్తు, దాని తర్వాత మాత్రం అది కనుమరుగవ్వడంతోనే ఇప్పుడు పార్టీల్లో కిందస్థాయి నేతల మధ్య సఖ్యత లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# 10 నుంచి పోరుబాటకు జగన్



విజయవాడ, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్‌లో తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటి వరకు మీడియా ముందు విమర్శలు, సభలో ప్రశ్నించడం, మెడికల్ కాలేజీలు సందర్శించడానికి పరిమితమైన వైసీపీ ఇప్పుడు ఆందోళన బాట పడుతోంది. ప్రజలకు మేలు చేసే కాలేజీలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపిస్తున్న జగన్ పార్టీ ఈ నెల పది నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నివాసంలో తాడేపల్లిలో మంగళవారం వైసీపీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు, పార్లమెంటు పరిశీలకులు పాల్గొన్నారు. పార్టీని బలోపేతం చేయడం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై ఆందోళనలు చేయడంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇందులో ముఖ్యంగా మెడికల్ కాలేజీలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని జగన్ అభిప్రాయపడ్డారు. దీన్ని వ్యతిరేకిస్తూ అక్టోబర్ పదో తేదీ నుంచి అక్టోబర్ 22 వరకు వివిధ రూపాల్లో తమ నిరస తెలియజేయబోతున్నట్టు వెల్లడించారు.

అక్టోబర్ 10 నుంచి 22 వరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రజల వద్దకు వెళ్ళి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించాలని, మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతాయని వివరించనున్నారు. భవిష్యత్‌లో పేదవాడికి వైద్య సాయం అందకుండా పోతుందని కూడా తెలియజేయనున్నారు. 28వ తేదీన ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు ర్యాలీలు తీస్తారు. నవంబర్ 12న జిల్లా కేంద్రంలో ధర్నాలు చేస్తారు. అనంతరం ప్రతి నియోజకవర్గంలో 50వే సంతకాలు సేకరిస్తారు. కోటి సంతకాలు, ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్‌కు తెలియజేస్తారు. దీని కోసం నవంబర్ 26న పార్టీ నేతలు గవర్నర్‌ని కలుస్తారు.అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించబోతున్నట్టు జగన్ ప్రకటించారు. మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాల సేకరించాలని టార్గెట్ పెట్టారు. నియోజకవర్గ సమన్వయ కర్తలు రోజుకు రెండు గ్రామాలు సందర్శించాలని సూచించారు. రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబరు 28న నియోజకవర్గ స్థాయిలో అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని చెప్పారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో జరిగే ర్యాలీలో తాను కూడా పాల్గొంటానని పేర్కొన్నారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాల దస్త్రాలను నవంబర్ 24న

# డ్రోన్ సిటీకి గ్రీన్ సిగ్నల్

కర్నూలు, అక్టోబరు 8, ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది కేంద్రం. ముఖ్యంగా ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీకి అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ తరచూ ఏపీలో పర్యటిస్తూ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ వస్తున్నారు. మరోసారి ఈనెల 16న ఏపీలో పర్యటించనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే కేవలం శ్రీశైలం ఆలయ సందర్శనే కాకుండా ప్రధాని కర్నూలులో డ్రోన్ సిటీకి శంకుస్థాపన చేస్తారని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి సచివాలయంలో ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.అమరావతిని డ్రోన్ల హబ్ గా మార్చాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కర్నూలులో డ్రోన్ల సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. డిసెంబర్లో ఏపీలో భారీ డ్రోన్ షో నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరగాలని.. ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ సిటీ అనేది చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్ట్. ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలులో పర్యటించనున్నారు. మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే వేదికపై ప్రధాని చేతుల మీదుగా డ్రోన్ సిటీని ప్రారంభించనున్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించనున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం ఆలయ సందర్శన సందర్భంగా పురావస్తు శాఖ ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. ఆలయ సంపద గురించి ప్రధానికి వివరించి ప్రయత్నం చేయనుంది. మరోవైపు భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు చంద్రబాబు. దాదాపు మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఇదే సభలో కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించనున్నారు

# గోవులను లారిలో అక్రమంగా హైదరాబాద్ తరలిస్తున్న ముఠా అరెస్టు

భద్రాచతం బూర్గంపాడు మండలం జింకల గూడెం గ్రామం నుండి అక్రమంగా పశువుల రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను బూర్గంపాడు పోలిసులు అరెస్టు చేసారు.బూర్గంపాడు మండలం జింకల గూడెం గ్రామం నుంచి హైదరాబాద్ కబేలకి 32 పశువులను లారీలో తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పశువులను తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకొని ఆ వాహనంతో పాటు అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

# టీడీపీ నేతల మధ్య సమన్వయం కరువు

గుంటూరు, అక్టోబరు 8, తెలుగుదేశం పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం సక్రమంగా పనిచేయడం లేదా? పార్టీ కార్యాలయం వల్లనే పార్టీ ఇన్ని రకాలుగా ఇబ్బందులు పడుతుందా? నేతల మధ్య సమన్వయం లేకపోవడానికి కూడా పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయం అనుసరిస్తున్న మెతక వైఖరి అని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు చేతుల్లోకి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత 1995 నుంచి ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ ఏం మాట్లాడాలన్నా అది ముందు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాల్సి ఉండేది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో ఉన్న ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మీడియా సమావేశం పెట్టాలన్నా, లేకపోతే అసెంబ్లీ సమావేశాల్లో ఏ విషయాలను అయినా ప్రస్తావించాలన్నా ముందుగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారం అందించాల్సి వచ్చేది. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే... ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఉండే లైబ్రరీలో అన్ని అంశాలకు సంబంధించిన విషయాలు.. అసెంబ్లీ చట్టాలకు సంబంధించిన సమగ్ర సమాచారం లభ్యమయ్యేది. నాడు దేవేందర్ గౌడ్ నుంచి కింది స్థాయి నేత వరకూ లైబ్రరీకి వెళ్లే అలవాటు ఉండేది. వారు అసెంబ్లీ సమావేశాల్లోనో, మీడియా సమావేశాల్లోనూ మాట్లాడాలంటే లైబ్రరీకి వెళ్లి తాము మాట్లాడబోయే అంశానికి సంబంధించిన వాటిపై అధ్యయనం చేసేవారు. గతంలో ఉన్న విషయాలను కూడా వారు ఆకళింపు చేసుకునే వారు. అధికారంలో ఉన్నప్పుడైనా, లేకపోయినా సరే ఖచ్చితంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చి అందుకు సంబంధించిన అంశాలను పరిశీలించేవారు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆ సంప్రదాయానికి నేతలు నీళ్లొదిలేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వారికి కేటాయించే సమయంలో మాత్రమే ఎమ్మెల్యేలు వస్తున్నారు. సబ్జెక్ట్ పై అవగాహన కోసం కానీ, తాము మాట్లాడలనుకున్న విషయాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియపర్చేందుకు ఇష్టపడటం లేదు. పార్టీ కేంద్ర కార్యాలయం కూడా దీనిని పట్టించుకోవడం లేదు. సీనియర్ నేతలకు మాత్రమే ఈ విషయం తెలుసు. ఇప్పుడంతా కొత్త తరం నాయకులు కావడంతో పార్టీ కేంద్ర కార్యాలయాన్ని అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు.

దీంతోనే సమస్యలు వస్తున్నాయన్న అభిప్రాయం టీడీపీ సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ పాలనలో బిజీగా ఉండటంతో పార్టీ కేంద్ర కార్యాలయం చూసుకోవాల్సి ఉన్నా వాటిని పట్టించుకోకపోవడంతో ఈ రకమైన సమస్యలు అసెంబ్లీలో గాని, బయట గాని తలెత్తుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇందుకు సంబధించి బలోపేతం చేస్తే బాగుంటుందన్న సూచనలు వస్తున్నాయి.

# మరో కొత్త ఆర్వోబీ

విజయవాడ, అక్టోబరు 8, ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మరో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం లభించింది. విజయవాడ వాంబేకాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వాంబే కాలనీ- మధురానగర్ మధ్యన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వాంబే కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రాజెక్టులలో కదలిక వస్తోంది. ఈ క్రమంలోనే విజయవాడ వాంబే కాలనీ వాసుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఈ కాలనీలో నివసించే పేదలు, కూలీల కల ఎట్టకేలకు నెరవేరనుంది. మధురానగర్ - వాంబేకాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి సంబంధించి అడుగులు పడనున్నాయి.అజిత్ సింగ్ నగర్, వాంబేకాలనీలలో నివసించే కూలీలు, నిరుపేదలు పనుల కోసం విజయవాడ నగరంలోకి రావాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది. సుమారు 50 వేల మంది కూలీలు, కార్మికులు విజయవాడలోకి రావాలంటే వాంబేకాలనీ-దేవీనగర్ మధ్య ఉన్న రైల్వేట్రాక్‌ను దాటాల్సి వస్తోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విజయవాడ- విశాఖ రైల్వేలైన్ దాటి దేవీనగర్, మధురానగర్ మీదుగా నిత్యం ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ట్రాక్ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండటంతో మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.దీంతో ఈ సమస్యను పరిష్కరించాలని, రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని చిన్ని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఈ అంశం మీద రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ కూడా రాశారు. ఈ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి.. వాంబే కాలనీ- మధురానగర్ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి లేఖ ద్వారా సమాచారం అందించారు.లిమిటెడ్ హైట్ సబ్ వే ( రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన డిజైన్, డ్రాయింగ్ పనులు ప్రారంభించామని.. లేఖలో వివరించారు. ఈ నిర్మాణం పూర్తి అయితే అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ మీద భారం తగ్గుతుంది. అలాగే వేలాది మందికి ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు చిరకాల స్వప్నమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో వాంబే కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# వైసీపీ గూటికి ఆమంచి

ఒంగోలు, అక్టోబరు 8, పోయిన చోటే వెతుక్కోవాలని చూస్తున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో బలపడాలని భావిస్తున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని చూస్తున్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే ఈ నెల 9న ఉత్తరాంధ్రలో పర్యటించనున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించి కూటమి ప్రభుత్వంపై సమరం మొదలు పెట్టనున్నారు. దానిని చివరి వరకు కొనసాగించాలని చూస్తున్నారు. 2003లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫార్ములాను అనుసరించనున్నారు. రాజకీయంగా అవకాశాలు లేని బలమైన నేతలను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఒక బలమైన నేతను పార్టీలోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ విషయంలో వై వి సుబ్బారెడ్డి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అక్కడ బాలినేని శ్రీనివాస్ రెడ్డి ద్వారా జరిగిన డ్యామేజ్ ను భర్తీ చేసేందుకు ఆమంచి కృష్ణమోహన్ రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి ప్రకాశం జిల్లా ఆ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది.

ఆ పార్టీకి బలమైన నేతగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఉండేవారు. ఈయన వై వి సుబ్బారెడ్డి కి స్వయానా బావ. వైయస్ జగన్మోహన్ రెడ్డికి సుబ్బారెడ్డి బాబాయ్ అవుతారు. ఈ లెక్కన శ్రీనివాస్ రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు. అందుకే వైయస్ రాజశేఖర్ రెడ్డి బాలినేని కి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. 2004లో తొలిసారిగా టిక్కెట్ ఇవ్వగా ఆయన గెలిచారు. దీంతో తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2009లో గెలిచిన బాలినేని ని మరోసారి మంత్రి పదవి ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్ వెంట అడుగులు వేశారు బాలినేని. 2014లో బాలినేని ఓడిపోగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారు బాలినేని. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని ని మంత్రిని చేశారు జగన్. కానీ విస్తరణలో తొలగించేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అది మొదలు అనేక రూపాల్లో జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు కు గురి చేస్తూ వచ్చారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జనసేనలో చేరిపోయారు బాలినేని.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్తూ వెళ్తూ బాలినేని జగన్మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అనేక రూపాల్లో ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఇవి జగన్మోహన్ రెడ్డిని ఎంతో బాధించాయి. అలాగని ప్రకాశం జిల్లాలో బలమైన నేతలు లేరు. కరణం బలరాం ఉన్న ఆశించిన స్థాయిలో ప్రభావం చూపడం లేదు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానికేతరుడు. ఇటువంటి పరిస్థితుల్లో బలమైన నేత ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి అవసరం. బాబాయ్ వై.వి సుబ్బారెడ్డి ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడు అవసరం. అందుకే ఇప్పుడు ఆమంచి కృష్ణమోహన్ వైపు జగన్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఆయనతో రాయబారాలు పూర్తయ్యాయని? త్వరలో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీలో చేరుతారని ప్రకాశం జిల్లాలో ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు ఆమంచి కృష్ణమోహన్. 2000లో వేటపాలెం కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2009లో దివంగత రోశయ్య ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి చీరాల నుంచి గెలిచారు. 2014లో ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించలేదు. ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలిచారు. రికార్డ్ సృష్టించారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. కానీ 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ ఆ ఎన్నికల్లో అనూహ్యంగా టిడిపి అభ్యర్థి కరణం బలరాం చేతిలో ఓడిపోయారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన కరణం బలరాం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. ఆమంచి కృష్ణమోహన్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆ ఇద్దరు నేతల మధ్య జరిగిన ఆధిపత్యంలో కరణం బలరాం వైపు జగన్ నిలిచారు. దీంతో ఆమంచి కృష్ణమోహన్ మనస్థాపానికి గురై 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి వైసీపీని దెబ్బతీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమంచి కృష్ణమోహన్ జనసేనలో చేరుతారని ప్రచారం సాగుతోంది.

కానీ ఆయనను వైసీపీలోకి తీసుకొచ్చేందుకు వైవి సుబ్బారెడ్డి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. త్వరలో జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరడం ఖాయమని తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి..

# ట్రావెల్ బస్సు ను ఢీకొన్న లారీ

ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 పై భీంసరి బ్రిడ్జి వద్ద బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి నాగపూర్‌కు వెళ్తున్న వర్మ ప్రైవేట్ ట్రావెల్ బస్సును వెనుక నుంచి లారీ ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రయాణికులు గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది రేఖ, వసీం గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

# మళ్లీ రెచ్చిపోయిన సుగాలీ

కర్నూలు, అక్టోబరు 8, మరోసారి సుగాలి ప్రీతి కేసు తెరపైకి వచ్చింది. ఆమె తల్లి పార్వతి దేవి ఈరోజు మీడియా ముందుకు వచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ జి సినిమాలో డైలాగ్ చెబుతూ పవన్ కళ్యాణ్ పై ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు. తమ కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని.. తన కుమార్తెకు న్యాయం చేయలేకపోయారని విమర్శలు చేశారు. గతంలో సైతం ఇదే తరహా ఆరోపణలు చేసిన సుగాలి పార్వతీదేవి.. జనసేన కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. అయితే తన పోరాట ఫలితం వల్లే నాడు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సుగాలి ప్రీతి కుటుంబానికి భూమితో పాటు ఇళ్ల స్థలం, బాధితురాలు తండ్రికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు పవన్ కళ్యాణ్. కాచిన చెట్టుకి రాళ్ల దెబ్బలు అన్నట్టు.. ఆ కుటుంబం కి అండగా నిలిచినందుకు తనపై విమర్శలు చేయడం బాధాకరమని చెప్పుకొచ్చారు. అయినా సరే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మరోసారి విమర్శలకు దిగడం హాట్ టాపిక్ అవుతోంది.కర్నూలు జిల్లాలో 2017లో సుగాలి ప్రీతి అనే విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందింది. స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ హైస్కూల్లో పదోతరగతి చదువుతున్న ఆమె అదే ఏడాది ఆగస్టు 18న ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. సుగాలి ప్రీతిని అత్యాచారం చేసి.. హత్య చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్ యాజమాన్యంతో పాటు యజమాని కుమారులపై ఆరోపణలు వచ్చాయి. అయితే విచారణలో భాగంగా కేసు అనేక మలుపులు తిరిగింది. యజమాని తో పాటు ఆయన కుమారులు కేసులో అరెస్టయ్యారు. కొద్ది రోజులకే బెయిల్ పై బయటకు వచ్చారు.అయితే ఈ కేసు విషయంలో పవన్ కళ్యాణ్ 2020లో స్పందించారు. కర్నూలులో ర్యాలీ చేశారు. కూటమి అధికారంలోకి వస్తే మొదటి కేసుగా పరిగణలోకి తీసుకొని విచారణ చేపడతామని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అటు తరువాత వైసిపి ప్రభుత్వం స్పందించింది. సిబిఐ తో విచారణ చేపడతామని చెప్పుకొచ్చింది. కానీ రకరకాల కారణాలు చెబుతూ విచారణ ప్రారంభం కాలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో సీబీఐ కేసు నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. అది మొదలు సుగాలి ప్రీతి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా మరోసారి సుగాలి ప్రీతి తల్లి పార్వతి దేవి మీడియా ముందుకు వచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ గొప్పలు చెబుతున్నారని.. కానీ తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. అసలు పవన్ కళ్యాణ్ ఒక్కసారైనా అసెంబ్లీలో ఈ విషయం మాట్లాడారా అని నిలదీశారు. అసలు పవన్ కళ్యాణ్ ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ నమ్మకద్రోహం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వీల్ చైర్ యాత్ర చేస్తానంటూ ప్రకటించారు. అవసరం అనుకుంటే కర్నూలు పర్యటనకు వచ్చే ప్రధాని నరేంద్ర మోడీని కలిసి న్యాయం చేయాలని వేడుకుంటానని చెప్పారు. మొత్తానికైతే సుగాలి ప్రీతి తల్లి మరోసారి మీడియా ముందుకు రావడం సంచలనంగా మారింది.

# ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

పాట్నా, అక్టోబరు 8, (న్యూస్ పల్స్) బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.బిహార్‌లో నవంబర్ 6న మొదటి దశలో 18 జిల్లాల్లోని 108 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఇందులో ఉత్తర, మధ్య, పశ్చిమ, దక్షిణ బిహార్‌లోని కొన్ని ముఖ్య నియోజకవర్గాలు చేరుతాయి. దర్భంగా, ఆరా, బిహార్‌షరీఫ్, నలంద, బక్సర్, చాప్రా, పట్నా వంటి ప్రాంతాలు ఇక్కడ భాగస్వామి. ఈ జిల్లాలు బీజేపీ, జేడీయూ కలిసి బలమైన పట్టు కలిగిన ప్రదేశాలుగా పరిగణించబడతాయి. రెండో దశలో, నవంబర్ 11న 20 జిల్లాల్లోని 120 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రక్సాల్, సుపౌల్, కటిహార్, కిషన్‌గంజ్, పూర్ణియా వంటి సరిహద్దు జిల్లాలు ఇక్కడ ప్రధానంగా ఉంటాయి, ఇవి ముస్లిం జనాభా ఆధిక్యత కలిగిన ప్రాంతాలు. మొత్తంగా రెండు విడతల్లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ విభజన ప్రథమ దశలో ఎన్‌డీఏకు అనుకూలంగా, రెండో దశలో మహాఘట్‌బంధన్‌కు అవకాశాలు కల్పిస్తుందని విశ్లేషకులు అంచనా.బిహార్‌లో రెండు కూటములు ప్రధానంగా ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ (బీజేపీ?జేడీయూ), ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ (ఆర్‌జేడీ?కాంగ్రెస్). ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అంచనా. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక, సీటు పంపిణీలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ కసరత్తు కూటముల మధ్య సమతుల్యతను పరీక్షిస్తుంది. ఎల్‌జేపీ విభజన, ఈ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ఫలితంగా, చిన్న పార్టీలు ఓట్లను చీల్చే అవకాశం పెరిగింది.ప్రీ పోల్ సర్వేలు ఎన్‌డీఏ, మహాఘట్‌బంధన్ మధ్య సమాన పోటీని సూచించాయి, అయితే మహాఘట్‌బంధన్‌కు స్వల్ప ఆధిక్యం (52%) ఎన్డీఏకు (38%) ఉందని ఒపీనియన్ పోల్స్ చెప్పాయి. కానీ సెప్టెంబర్ నుంచి పరిస్థితి మారింది. నీతీష్ కుమార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థ, ఓటర్ల మనసులను ఆకర్షించాయి. మహిళల ఖాతాల్లో ఆగస్టు?సెప్టెంబర్‌లో బదిలీలు సమయానికి చేయబడటం, యువతకు రూ.10 వేల సహాయ పథకం ప్రారంభం వంటివి ఈ మార్పుకు మూలం. నీతీష్‌కు రాష్ట్రవ్యాప్తంగా భావోద్వేగ సానుభూతి ఉండటం వల్ల, కూటమి మార్పులు జరిగినా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇది ఎన్‌డీఏకు మొత్తం బలాన్ని పెంచుతూ, పోటీని ఒక్కసారిగా మలుపు తిప్పుతోంది.బిహార్ ఎన్నికలు కుల ఆధారిత ఓటు బ్యాంకుల చుట్టూ తిరుగుతాయి. మహాఘట్‌బంధన్‌కు ముస్లిం సమాజం (17%), యాదవులు (14%) ప్రధాన మద్దతు. అయితే చదువుకున్న యువ యాదవులు స్వల్పంగా ఎన్‌డీఏ వైపు మొగ్గు చూపవచ్చు. ఎన్‌డీఏ వైపు అగ్రవర్ణాలు, ఓబీసీలు బలంగా ఉంటారు. దళితులు (20%)లో మూసహార్ కమ్యూనిటీ (5%)కు హిందుస్తాన్ అవామీ మోర్చా, ఆర్‌జేడీ, ఎల్‌జేపీ (ఇది రెండు భాగాలుగా విభజించబడి, ఒకటి కాంగ్రెస్‌తో, మరొకటి బీజేపీతో) మద్దతు ఉంది. చమార్ సమాజం మహాఘట్‌బంధన్‌కు సానుకూలం. ఈ స్పష్టమైన విభజనల మధ్య తటస్థ ఓటర్లు, చిన్న పార్టీల ప్రభావం కీలకం. జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిశోర్) మద్దతు 10% నుంచి 6%కి తగ్గడం, ఎన్‌డీఏకు అనుకూలం. ఆప్ అన్ని స్థానాల్లో పోటీ ప్రకటించడం వల్ల ఓట్లు చీలే అవకాశం ఉంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు విభజించబడితే, జేడీయూ?బీజేపీ కలిసి మెజారిటీ సాధించవచ్చు.ఇక ఇప్పటి వరకు మోదీ రంగంలోకి దిగలేదు. ఆయన కూడా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున నాలుగైదు సభలు నిర్వహించే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం చాలా రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో కూడా అదే నినాదంతో ముందుకు సాగే అవకాశం ఉంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో మోదీ వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత మారుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 67 స్థానాలు 3 వేల ఓట్ల మెజారిటీతోనే నిర్ణయించబడ్డాయి, ఇది ఈసారి కూడా హోరాహోరీ పోటీ సూచిస్తోంది.

తటస్థ ఓటర్లు తగ్గుతున్న నేపథ్యంలో, పథకాలు, నాయకుల ఇమేజ్ ఫలితాలను ప్రభావితం చేస్తాయి.

మొత్తంగా, ఎన్‌డీఏకు స్వల్ప ఆధిక్యం కనిపిస్తున్నా, మహాఘట్‌బంధన్ సరిహద్దు ప్రాంతాల్లో బలపడితే సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ ఎన్నికలు బిహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తాయని అంచనా.

# జగన్ ఆన్ ఫైర్ వయా ఎంప్లాయిస్

నెల్లూరు, అక్టోబరు 8, ఏపీలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరుబాట పట్టనున్నాయా? కూటమి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించనున్నాయా? అందుకు తగ్గ గ్రౌండ్ వర్క్ సిద్ధమవుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వైద్యులు, సచివాలయ ఉద్యోగులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే కొన్ని ఉద్యోగ సంఘాల నేతలు సంచలన ఆరోపణలు చేస్తున్నారు కూటమి ప్రభుత్వంపై. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన ఉద్యోగ సంఘాల నేతలు తెరపైకి వస్తున్నారు. జిల్లాల పర్యటన చేస్తున్నారు.

అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ సంఘాలకు మద్దతుగా ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను రోడ్డున పడేసిందని.. వారి బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులతో కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే ప్రయత్నం జరుగుతోందన్న అనుమానాలు పెరుగుతున్నాయి.2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు. నవరత్నాలకు ప్రాధాన్యం ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను చాలా తేలికగా తీసుకున్నారు. చివరకు వారి జీతాల చెల్లింపులో కూడా ఇబ్బందులు తెచ్చిపెట్టారు. ఒకటో తేదీన అందాల్సిన జీతాన్ని ఎప్పుడో నెల మధ్యలో ఇచ్చేవారు. వారికి సంబంధించిన రాయితీలను నిలిపివేశారు. అన్ని రకాల చెల్లింపులను జాప్యం చేశారు. ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. రోడ్లపైకి వచ్చి నిరసన చేసే పరిస్థితికి వచ్చింది. ప్రభుత్వం నుంచి కవ్వింపు చర్యలు ఎదురు కావడంతో ఆందోళనలు తీవ్రతరమయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రత్యర్థులకు మించి.. ఉద్యోగులు శత్రువులుగా మారారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దారుణంగా ఓడించడంలో వారి పాత్ర కీలకం.

అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ఎదురైన అంశాలను గుణపాఠాలుగా మార్చుకోవాల్సిన కూటమి ప్రభుత్వం.. ఉద్యోగుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ముఖ్యంగా పెండింగ్ డీఏ విషయంలో ప్రతి మంత్రివర్గ సమావేశంలో సానుకూల ప్రకటన వస్తుందని ఉద్యోగులతో పాటు ఉపాధ్యాయులు ఎదురుచూస్తూ వచ్చారు. కానీ నిరాశ ఎదురవుతూ వచ్చింది. అయితే దసరాకు పెండింగ్ డీఏలు విడుదల చేస్తారని భావించారు. కానీ అలా జరగలేదు. ఈనెల 10 న మంత్రివర్గ సమావేశం జరగనుంది. దీపావళి కానుకగా రాయితీలతో పాటు చెల్లింపులు చేస్తారని ఇప్పుడు ప్రచారం ప్రారంభం అయింది.అయితే ఒకవైపు ఉద్యోగుల డీఏలకు సంబంధించి ప్రభుత్వ ప్రకటన ఉంటుందని పెద్ద ఎత్తున వార్తలు వస్తుండగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుకూల ఉద్యోగ సంఘం నేత ఒకరు సంచలన ఆరోపణలు చేశారు.

వైసిపి ప్రభుత్వం పై ఉద్యోగులు విరక్తి చెంది మూడేళ్ల తర్వాత బయటకు వచ్చారని.. కానీ కూటమి ప్రభుత్వ చర్యల పుణ్యమా అని ఇప్పుడే రోడ్లపైకి వస్తున్నారని వచ్చారు. ఎంత జరుగుతున్నా కూటమికి అనుకూలంగా పనిచేసిన ఉద్యోగుల సంఘ నేతలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు.

అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి సంచలన ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులను దారుణంగా వంచిందని.. తక్షణం వారికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

దీంతో ఉద్యోగ సంఘాల కదలికలు అనుసరించి తెర వెనుక ఉద్యమాలకు సన్నద్ధం అవుతున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి.

చూడాలి మరి ఏం జరుగుతుందో?

# జూబ్లిహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి

హైదరాబాద్, అక్టోబరుచ8, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కన్నా ఎక్కువగా జూబ్లిహిల్స్ ఉపఎన్నికపైనే దృష్టి సారించారు. తెలంగాణలో సంఖ్యాపరంగా పార్టీలు ఎక్కువే. కానీ ప్రధాన పోటీ జరిగేది మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్యనే. అయితే జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో డైరక్ట్ పాలిటిక్స్ అసలు కనిపించడం లేదు. అన్నీ తెర వెనుక రాజకీయాలే కనిపిస్తున్నాయి. పార్టీల గెలుపు వెనుక రాజకీయ సమీకరణాలే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందుకే ఇతర పార్టీల మద్దతు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. మజ్లిస్ పార్టీతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ పార్టీ మద్దతు తమకే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కానీ మజ్లిస్ వైపు నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. మజ్లిస్ విధానం ప్రకారం ఆ పార్టీ ఎవరికి బహిరంగంగా మద్దతు ప్రకటించదు. కానీ లోపాయికారీ మద్దతు మాత్రం ఇస్తూ ఉంటుంది. సాధారణంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో సన్నిహితంగా ఉండి పొలిటికల్ ఫిక్సింగ్ చేసుకుంటారు. తమ అడ్డా అయిన పాతబస్తీలోకి ఎవరూ రాకుండా.. బయట వైపు ఆయా పార్టీలకు మద్దతు ఇస్తూంటారు. ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీకి అదే సహకరించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి తమకు సహకరిస్తారని అనుకుంటున్నారు. మజ్లిస్ 2014లో జూబ్లిహిల్స్ లో పోటీ చేసింది. రెండో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత బీఆర్ఎస్ కుక సహకారంలో భాగంగా 2018, 2023 ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇప్పుడు కూడా పోటీపై ఎలాంటి ప్రకటన చేయలేదు కాబట్టి కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కానీ పాత పరిచయాలతో బీఆర్ఎస్ కూడా మజ్లిస్ మద్దతు కోసం ప్రయత్నిస్తోంది. మరో వైపు ఉపఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ సిరియస్ గా దృష్టి సారించలేదు. గతంలో ఎప్పుడు ఉపఎన్నికలు జరిగినా.. పోటీ బీజేపీ, బీఆర్ఎస్ మధ్యనే అన్నట్లుగా ఉండేది. దుబ్బాక, హు?జరాబాద్, మునుగోడు వంటి చోట్ల ఇదే జరిగింది. కానీ జూబ్లిహిల్స్ కు వచ్చే సరికి ఆ పార్టీ నెమ్మదిగా ఉంది. అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఎన్డీఏ కూటమిలో ఉన్న తెలుగుదేశం పార్టీకి జూబ్లిహిల్స్ లో బలం ఉంది. అందుకే ఆ పార్టీ మద్దతు కోసం కూడా బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. గతంలో కేటీఆర్ లోకేష్ తో సమావేశమయ్యారన్న ప్రచారం జరిగింది. మాగంటి గోపీనాథ్ టీడీపీ నేత. దశాబ్దాల పాటు టీడీపీలో ఉన్నారు. ఆయన సతీమణి కే టిక్కెట్ ఇచ్చారు కాబట్టి టీడీపీ క్యాడర్ సహకరిస్తుందని అనుకుంటున్నారు. ఇదే అనుమానాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి కూడా వెలిబుచ్చారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గం పూర్తిగా అర్బన్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్లు గేమ్ ఛేంజర్ గా ఉన్నారు. అదే సమయంలో ఇతర వర్గాలు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ గట్టిగా తలపడే అవకాశాలు ఉన్నాయి. మిగతా పార్టీలు పోటీలో ఉంటాయా.. పోటీలో లేకపోతే ఎవరికి ప్రత్యక్షంగా లేదా .. పరోక్షంగా సపోర్టు చేస్తాయన్నది ఎన్నికల ఫలితాలను తేల్చనుంది. అందుకే అన్న ?రాజకీయ పార్టీలు తెర వెనుక ప్రయత్నాల్లో బీజీగా ఉన్నాయి.

# మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

ముంబై, అక్టోబరు 8, (న్యూస్ పల్స్) ఖరీదైన లోహాల గురించి ప్రస్తావన వస్తేముందు వరుసలో ఉంటుంది బంగారం. పైగా ఇటీవల కాలంలో బంగారం ధర అంతకుమించి అనే స్థాయిలో పెరిగిపోతుంది. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియడం లేదు కానీ.. ప్రస్తుతానికి అయితే ధర తారాజువ్వలాగా ఆకాశంలో ప్రయాణం చేస్తోంది. ఒకప్పుడు తులం బంగారం ధర 50 నుంచి 60 వేల మధ్యలో ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా 1,20,000 మార్కును దాటిపోయింది. లక్ష రూపాయలకు తులం అంటేనే చాలామంది నోర్లు వెళ్లబెట్టారు. కానీ ఇప్పుడు లక్ష 50 వేల వరకు వెళ్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొందరేమో ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ ఊగిసలాట మధ్య మరో చర్చ కూడా మొదలైంది.బంగారమే అత్యంత ఖరీదైన లోహం అనుకుంటే.. ఇప్పుడు దానిని మించిపోయేలా ఉంది వెండి. ఒకప్పుడు వెండికి అంతగా డిమాండ్ గా ఉండేది కాదు. కిలో ధర మహా అయితే 20 నుంచి 40 వేల మధ్యలో ఉండేది. కానీ ఇప్పుడు రెండు కిలో ధర లక్ష రూపాయలను మించిపోయింది. అంతేకాదు ధరలో బంగారంతో పోటీపడుతోంది. గడిచిన ఏడాదిలోనే వెండి ధర ఏకంగా 54 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో వెండిని విపరీతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఇలాగే ఉంటే వెండి కిలో ధర 2 లక్షలకు చేరుకుంటుందని, వచ్చే ఐదేళ్లలో మూడు లక్షల బాగా వెళు తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లు కూడా బంగారం పై కంటే వెండి మీద ఎక్కువ పెట్టుబడి పెడుతున్నట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. సౌర విద్యుత్ తయారీలో వెండి కి విపరీతమైన ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్యానెల్స్ నిర్మాణంలో వెండికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్లే వెండి ధర విపరీతంగా పెరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాలలో బంగారానికి డిమాండ్ తగ్గిపోతుందని.. ఇదే సమయంలో వెండికి గిరాకీ పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.. "ఒకప్పుడు వెండికి అంతగా గిరాకీ ఉండేది కాదు. పారిశ్రామిక అవసరాలు పెరిగిపోయాయి. సౌర విద్యుత్ ఫలకాల తయారీలో వెండి వినియోగం ఎక్కువైంది. అందువల్లే ఈ లోహానికి డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు కాలంలో ధర మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని" నిపుణులు పేర్కొంటున్నారు.

## క్వారీలో పిడుగు పడటంతో ముగ్గురు మృతి?

## మరో నలుగురికి గాయాలు

శ్రీకాకుళం జిల్లామెళియాపుట్టి మండలంలోని జంగలపాడు రాజయోగి క్వారీలో పిడుగు పడటంతో ముగ్గురు కూలీలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో బైపోతు హరిప్రసాద్ పరిస్థితి చాలా విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులు శ్రావణ్ కుమార్ (45), ఏళ్ల హేమరాజ్ (25), పింటు (25) గుర్తించారు

## యాచారంలో బీఆర్ఎస్ నిరసన

రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు వివరిస్తూ మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన అన్నారు.

# పోటీ చేసే అభ్యర్థులకు ఈసీ గైడ్ లైన్స్

నిజామాబాద్, అక్టోబరు 8, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. మొత్తం 5 దశల్లో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, 3 దశల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలకు ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని షెడ్యూల్ విడుదల చేశారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. త్వరలో ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్ నగదు, వ్యయం పరిమితులపై తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయడానికి అవకాశం ఉంది. అయితే నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పరిగణిస్తారు. గ్రామ సేవకులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థలు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సైతం పోటీ చేయవచ్చు. పోటీ చేసే గ్రామం, స్థానిక నియోజకవర్గంలో అభ్యర్థి ఓటు హక్కు కలిగి ఉండాలి. మతసంబంధమైన సంస్థల చైర్మన్లతో పాటు సభ్యులకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. సింగరేణి, ఆర్టీసీలో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్ లేదా సెక్రటరీ హోదాలో పనిచేసే వారు మినహా ఇతర ఉద్యోగులు పోటీకి అర్హులు. క్రిమినల్ కోర్టులో కొన్ని నేరాలకు శిక్ష పడిన వారు, శిక్ష విధించిన తేదీ నుంచి 5 సంవత్సరాల వరకు ఎన్నికకు అనర్హులవుతారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు పోటీ చేసేందుకు అనర్హులు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా (కాంట్రాక్టర్లు) స్థానిక ఎన్నికల్లో అనర్హులు అవుతారు. స్థానిక సంస్థల అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ధారించింది. జడ్పీటీసీ అభ్యర్థి గరిష్టంగా రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి గరిష్టంగా రూ.1.5 లక్షలు ఖర్చు చేయవచ్చు. ఇక 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రూ.2.5 లక్షల వరకు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉంటే రూ.1.5 లక్షల వరకే ఖర్చు చేయాలని ఈసీ పేర్కొంది. అలాగే 5000 కంటే జనాభా ఎక్కువ ఉన్న పంచాయతీలో వార్డు సభ్యుడు రూ.50 వేలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉంటే గరిష్టంగా రూ.30 వేలు ఖర్చు చేయవచ్చు. అభ్యర్థులు తప్పనిసరిగా తమ బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించాలి. దాంతో పాటు ఎన్నికల ఖర్చుల వివరాలు ఇవ్వాలి. అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు తమ అర్హతలు, క్రిమినల్ చరిత్ర, ఆస్తులతో పాటు అప్పులు, చదువు వివరాలపై సెల్ఫ్ డిక్లరేషన్ అఫిడవిట్ దాఖలు చేయాలి. ఒక్క వివరాలు లేకపోయినా నామినేషన్ రిజెక్ట్ అవుతుంద. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు.

అభ్యర్థులు ఎంత డిపాజిట్ చేయాలి..

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీచేసే కేటగిరీని బట్టి డిపాజిట్ చేయాలి. జడ్పీటీసీ అభ్యర్థి (జనరల్?) అయితే రూ.5 వేలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు అయితే రూ. 2,500 డిపాజిట్ చేయాలి. ఎంపీటీసీ అభ్యర్థులు రూ.2,500 (జనరల్).. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250.. సర్పంచ్ ?అభ్యర్థి జనరల్ అయితే రూ.2 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1000.. వార్డు సభ్యుడు జనరల్ అయితే రూ.500.. ఎస్సీ, ఎస్టీ, బీసీలు యితే రూ.250 డపాజిట్ చేయాలి. అభ్యర్థులు పంచాయతీల పన్ను బకాయిలతో పాటు కరెంట్? బిల్లులు చెల్లించి రసీదులు తీసుకోవాలి. ముఖ్యంగా అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికెట్స్ తీసుకుని ఉండాలి.

# పార్టీకి ఇబ్బందిగా మారిన మంత్రుల గొడవలు

హైదరాబాద్, అక్టోబరు 8, కాంగ్రెస్ పార్టీకి శత్రువుల ఎవరూ ఉండరు. ప్రత్యర్థులు కూడా ఎవరూ ఏమీ చేయలేరు. కానీ కాంగ్రెస్ ఓటమికి మాత్రం కారణం ఆ పార్టీనేతలేనని చెప్పాలి. జనం ఓట్లేసి గెలిపించి అధికారాన్ని అప్పగించినా దానిని నిలుపుకోవడం చేతకాని ఏకైక పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎవరు వారు తోపులు. తమవల్లనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఫీలింగ్ బలంగా నేతల్లో ఉంటుంది. అందుకే వారు ఏమాట్లాడుతున్నారో.. ఎవరికీ అర్థం కాదు. గతంలో మాదిరి కాదు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు చేరుతున్నాయి. భయం లేదు.. భక్తి లేదు.. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలే శత్రువులు అని చెప్పడానికి సందేహం లేదు. ఒక్కోసారి వారు చేసే వ్యాఖ్యలు పార్టీ పతనానికి కూడా దారి తీస్తాయి. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలువైరల్ గా మారాయి. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆలస్యంగా సభకు రావడంతో పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మీడియా మైకులు క్యాచ్ చేశాయి. అంతటి పరుష పదజాలాన్ని నిజంగా పొన్నం ప్రభాకర్ గతంలో ఎన్నడూ ఉపయోగించలేదు. స్టూడెంట్ యూనియన్ నుంచి వచ్చిన నేత కావడంతో ఆచి తూచి వ్యవహరించే నేతగా పార్టీలో గుర్తింపు పొందిన పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ గురించి చేసిన వ్యాఖ్యలు ఒక సామాజికవర్గం వారిని కించపర్చే విధంగా మారాయి. కానీ తాను అడ్లూరి లక్ష్మణ్ గురించి మాట్లాడలేదని పొన్నం ప్రభాకర్ ఇప్పటికీ సమర్థించుకుంటున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లది ఒకే జిల్లా. ఇద్దరూ కరీంనగర్ జిల్లాకు చెందిన నేతలు కావడంతో ఏదైనా పాత పగలు ఉన్నాయేమోనని కార్యకర్తలు కూడా భావిస్తున్నారు. కానీ అడ్లూరి లక్ష్మణ్ మాత్రం తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వాడిని కాబట్టి, మంత్రి పదవి వచ్చిందని పొన్నం ఇటువంటి వ్యాఖ్యలు చేశారంటున్నారు. ఆయన తనకు తాను తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పాలంటున్నారు. మరొకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇద్దరి మంత్రుల మధ్య మొదలయిన రచ్చ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. రేపు ఇద్దరినీ కూర్చోబెట్టి మాట్లాడతామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. నష్టనివారణ చర్యలు చేపట్టాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మరి కాంగ్రెస్ ను ఓడించడానికి కేసీఆర్ పెద్దగా కష్టపడాల్సిన పనిలేదని, వారి పార్టీని వారే ఓడించుకుంటారని, బిందాస్ గా ఉండాలని సోషల్ మీడియాలో కామెంట్స్ నెటిజెన్లు చేస్తున్నారు.

# వరంగల్ లో రైల్వే మెగా డిపో

వరంగల్ అక్టోబరు 8, తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా సామర్థ్యం పెంచేందుకు రూ.1,361 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.908 కోట్లతో మహబూబాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కానుంది. ఇది రైళ్ల నిర్వహణను వేగవంతం చేసి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రూ.1,361 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సౌత్ సెంట్రల్ రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం నిధుల్లో సింహభాగం అంటే రూ.908.15 కోట్లు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహబూబాబాద్‌లో మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం కేటాయించారు. సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ మెగా డిపో అందుబాటులోకి వస్తే సరకు రవాణా రైళ్లకు సంబంధించి అన్ని రకాల కీలక నిర్వహణ పనులు ఇక్కడే జరుగుతాయి. ఇందులో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్ హాలింగ్ వంటి ప్రధాన నిర్వహణ కార్యకలాపాలు, అలాగే సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా సరకు రవాణా రైళ్ల మరమ్మత్తులు, తనిఖీలు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయి.అంబ్రెల్లా వర్క్స్ కింద మంజూరైన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు విస్తరించడం వలన రైళ్ల ఆలస్యం తగ్గుతుందని.., సరకు రవాణా వేగం పెరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు ఈ డిపో రాకతో ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక పారిశ్రామికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అంటున్నారు. ఈ మెగా డిపో ద్వారా సరకు రవాణా వ్యవస్థ మరింత పటిష్టమై, కేంద్ర ప్రభుత్వ గతిశక్తి మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి సౌత్ సెంట్రల్ రైల్వేకు ఒక కీలకమైన చర్యగా పరిగణించవచ్చునని చెబుతున్నారు. త్వరలోనే ఈ రైల్వే మెగా డిపో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ముందుకు సాగని కాజీపేట రైల్వే పనులు

కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది.ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది

రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు/ఎస్కేలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి.

కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు

# సమ్మక్క, సారలమ్మ వర్శిటీ పనులు ప్రారంభం

వరంగల్ అక్టోబరు 8, ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ గుట్ట వద్ద ప్రతిష్టాత్మక సమ్మక్క సారలమ్మ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన ముఖ్య ఘట్టం జరిగింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు.ఈ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా ఈ ప్రాంత యువతకు ఉన్నత విద్యావకాశాలు మెరుగుపడతాయని, ముఖ్యంగా గిరిజన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రతిభను పెంచుకునేందుకు ఇదొక బలమైన వేదిక అవుతుందని ఆమె అన్నారు. రూ. 24 కోట్ల వ్యయంతో 8.4 కిలోమీటర్ల పొడవైన ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జి. నాగేష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుమంత్రి సీతక్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తుందని.. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాలు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం ఆధునిక గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, హాస్టళ్లు, తరగతి గదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ములుగు జిల్లాకు ఈ విశ్వవిద్యాలయం ప్రత్యేక గౌరవాన్ని, విద్యా రంగంలో కొత్త మైలురాయిని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ.. ఈ నూతన విశ్వవిద్యాలయంలో 80 శాతం ప్రవేశ అవకాశాలు స్థానిక విద్యార్థులకే దక్కుతాయని స్పష్టం చేశారు. ఇది ప్రాంతీయ ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నాగేష్.. ఈ ప్రాంత గిరిజనుల విద్యాభివృద్ధి, వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విశ్వవిద్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే.. ఇది ఆర్థిక అభివృద్ధిలోనూ ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ.. రాబోయే ఐదేళ్లలో 3 వేల నుంచి 5 వేల మంది విద్యార్థులు ఇక్కడ ఉన్నత విద్యను అభ్యసించవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం 42 మంది విద్యార్థులు కేంద్రీయ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు పొంది విద్యనభ్యసి స్తున్నారని, వారికి నైపుణ్యాభివృద్ధి కోసం టాస్క్ సెంటర్ ద్వారా శిక్షణ కూడా అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలం బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు

భద్రాచలం: భద్రాచలం పట్టణంలో మంగళవారం సాయంత్రం టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి పోలీసులు నాలుగు చోట్ల బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు నిర్వహించారు. జనసంచార ప్రాంతాలు, ఇళ్ల మధ్యలో అనుమతి లేకుండా భారీగా బాణసంచా నిల్వ చేసినట్లు సమాచారం అందడంతో గోదాములను తనిఖీ చేశారు. దీపావళి పండుగ సందర్భంగా వ్యాపారులు ముందుగానే తెప్పించిన ఈ బాణసంచాకు అనుమతులు తీసుకోలేదని, రూ. 10 లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

### పొన్నం వ్యాఖ్యలపై దళిత సంఘాల అందోళన

జగిత్యాల మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యల పట్ల ధర్మపురిలో దళిత సంఘాలు ఆందోళనకు దిగాయి. అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. కాని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని దళిత సంఘాలు అంబేద్కర్ యువజన సంఘాలు హెచ్చరించారు.

# సోలో బతుకే సో బెటర్ కమలం దారి అదేనా

హైదరాబాద్, అక్టోబరు 8, తెలంగాణ బీజేపీ ఒక విషయంలో మాత్రం స్పష్టంగా ఉంది. ఏ ఎన్నిక జరిగినా ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుంది. మిగిలిన పార్టీల నేతలను తమలో కలుపుకుని మరింత బలోపేతమై తెలంగాణ రాష్ట్రాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు ససేమిరా అంగీకరించడం లేదు. సొంతంగా తెలంగాణలో ఎదగడమే దాని అసలు లక్ష్యంగా కనిపిస్తుంది. రాష్ట్ర నాయకులు మాత్రమే కాదు.. కేంద్ర నాయకత్వం కూడా ఈ విషయంలో ఒకే మాట.. ఒకే తీరు. తమకు ఎవరితోనూ పొత్తు అవసరం లేదన్న అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేస్తున్నారంటే బీజేపీ లో అంత కాన్ఫిడెన్స్ ఎందుకు పెరిగిందన్న దానిపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ఒంటరి పోరు చేయాలని నిర్ణయించింది. . 2014కు ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఉమ్మడి రాష్ట్రంగా ఉండేవి. అప్పుడు పార్టీ అధ్యక్ష పదవిలో ఎవరున్నప్పటికీ రెండు చోట్ల పెద్దగా పార్టీకి ఎదుగుదల కనిపించలేదు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రం ఆంధ్రప్రదేశ్ లో తన బలాన్ని ఏ మాత్రం పెంచుకోలేకపోయింది. అయితే అక్కడ కూటమిని కట్టింది. తెలుగుదేశం పార్టీ, జనసేనతో కలసి అధికారంలోకి రాగలిగింది. అవసరమైన స్థానాలను పొందగలిగింది. రాష్ట్ర విభజన జరిగిన తొలి ఎన్నికలోనూ టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి. 2019 ఎన్నికల్లో విడిగా పోటీ చేసి ఓటమిని చవిచూశాయి. బీజేపీకి అయితే ఒక్క శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలసి సూపర్ విక్టరీని సాధించాయి. దసరా షాపింగ్ గ్రైడ్రేడీ అయిపోండి దొరా సొంతంగా గ్రాఫ్ పెంచుకునేలా... ఇక తెలంగాణలోకి వచ్చేసరికి బీజేపీ గ్రాఫ్ సొంతంగా పెంచుకుంటూ పోతుంది. 2014 ఎన్నికల్లో కొన్ని సీట్లను గెలిచిన బీజేపీ 2018 శాసనసభ ఎన్నికల్లో మాత్రం కేవలం ఒక్క స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే 2023 ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ ఎనిమిది పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి మరింత గ్రాఫ్ ను మెరుగుపర్చుకుంది. అందుకే ఏపీలో కూటమి ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం తెలుగుదేశం పార్టీ, జనసేనలతో పొత్తు ఉండబోదని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. తెలంగాణలో ఆ రెండు పార్టీలు సీమాంధ్రకు చెందిన పార్టీలుగా గుర్తింపు పొందడంతో దూరం పెట్టారన్నది వాస్తవం. వచ్చే నెలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది.ఈ ఎన్నికలోనూ బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవన్నది పార్టీ నేతల అభిప్రాయంగా ఉంది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో టీడీపీతో పాటు సినిమా వాళ్లు ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ రెండు పార్టీలతో పొత్తుకు కమలనాధులు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఒక్కసారి పొత్తు పెట్టుకుంటే రాజకీయంగా ఆంధ్ర సెంటిమెంట్ ను ప్రత్యర్థులు పైకి ఎగదోసే అవకాశముందని భావించి పొత్తు లేదని ముందుగానే నేతలు కుండబద్దలు కొట్టేస్తు?న్నారు. కూటమి అంత వరకే ఉంటుందని, బార్డర్ దాటి ఇటు వైపు మాత్రం రాదని తెలంగాణ బీజేపీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఒంటరిపోరాటమేనని స్పష్టం చేస్తున్నారు.

# నల్గోండలో సై అంటున్న పార్టీలు

నల్గోండ, అక్టోబరు 8, ఎప్పుడు వస్తాయని వేచి చుసిన స్థానిక సంస్థల ఎన్నికలు రానే వచ్చాయి. రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేశారు. గ్రామాల్లో , పట్టణాల్లో ఎన్నికల సందడి మొదలైంది. గురువారం హైకోర్టు ఏం తీర్పు ఇవ్వబోతుందోందన్న ఆందోళన రాజకీయ నాయకుల్లో, ఆశావహుల్లో మొదలైంది. కొంతమందికి రిజర్వేషన్లు అనుకూలిస్తే మరి కొంతమందికి ఆశలుఅడియాశలయ్యాయి.దింతో రాజకీయ రణరంగం మొదలైంది. అధికార ప్రతిపక్ష పార్టీలకు దరఖాస్తుల విలువ మొదలైంది. ఒక ఎంపీటీసీ, జడ్పిటిసి పదవికి సుమారు పదిమంది ఆశావహులు దరఖాస్తులు చేసుకుంటున్నారు.అధికార ప్రతిపక్ష పార్టీలలో టికెట్ ఎవరికీ వస్తుందోఅని ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఎవరికివారు ప్రయత్నాలు, పైరవి లు మొదలుపెట్టారు. విడి,విడిగా గ్రామాలలో గుంపులు గుంపులుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.కులాల వారిగా మతాల వారీగా పార్టీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం మొదలయ్యాయి. నేను పోటీలో ఉన్నానని సంకేతాలు ప్రజల్లోకి తీసుకు వెళు తున్నారు.ఆశాహహులుఖర్చు చేయడం మొదలుపెట్టారు.నేనున్నానంటే నేనున్నానంటూ పోటీ పడుతూ చాప కింద నీరులగా ఇంటింటికి ప్రచారం మొదలుపెట్టారు.. దరఖాస్తులతో అధికార ప్రతిపక్ష పార్టీలకు ఒక తలనొప్పి లాగా మారింది. ఒకరికి టికెట్ ఇస్తే మిగతావారని ఎలా బుజ్జగించాలో తెలియని పరిస్థితి.బుజ్జగింపులకు ఒప్పుకుం టారా లేక వ్యతిరేకంగా పనిచేస్తారా తెలియని ఆందోళన మొదలైంది.కొంతమంది టికెట్ దక్కపోతే ఇండిపెండెంట్ గా అయినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని సంకేతాలు ఇస్తున్నారు. ఏది ఏమైనా ఈ స్థానిక సంస్థల్లో ఏం జరగబోతుందో అని వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. స్థానిక సంస్థల ఎన్ని కల కోసం సర్పంచి, ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారుయ్యాయి. నకిరేకల్అసెంబ్లీనియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు 12, సర్పంచి, ఎంపీటీసీ స్థానాలు 201 ఉన్నాయి. వీటిలో మొత్తం మహిళలకు 78 స్థానాలను రిజర్వు చేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల్లో ఐదు, సర్పంచి, ఎంపీటీసీ స్థానాల్లో 73 మహిళలకు దక్కాయి.

మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలు..

నకిరేకల్ మండలం 9స్థానాల్లో 4స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 2, బీసీ- 4, జనరల్- 3 స్థానాలు ఉన్నాయి.

కేతపల్లి మండలం 11 స్థానాల్లో04స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 3, బీసీ- 5, జనరల్- 3 స్థానాలు ఉన్నాయి.

కట్టంగూర్ మండలం 13 స్థానాల్లో 6స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 3, బిసి- 6, జనరల్- 4 స్థానాలు ఉన్నాయి.

నార్కట్‌పల్లి మండలం 15 స్థానాల్లో07స్థానాలనుమహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 03,బీసీ-06, జనరల్- 06 స్థానాలు ఉన్నాయి.

చిట్యాల మండలం 12 స్థానాలకు 5స్థానాలను మహిళలకురిజర్వ్ కేటాయించారు.ఎస్సి- 3, బిసి- 6, జనరల్ -6 స్థానాలు ఉన్నాయి.

రామన్నపేట మండలం 15 స్థానాలకు 3 మహిళా స్థానాలను రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 3, బీసీ-6, జనరల్ -6 స్థానాలు ఉన్నాయి

సర్పంచి స్థానాల రిజర్వేషన్లు.

నకిరేకల్ మండలం 17స్థానాల్లో 8స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ- 4, బీసీ- 3, జనరల్- 10 స్థానాలు ఉన్నాయి.

కేతపల్లి మండలం 16 స్థానాల్లో 7స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 4, బీసీ- 7 ,జనరల్- 5, స్థానాలు ఉన్నాయి.

కట్టంగూర్ మండలం 22 స్థానాల్లో 10 స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ-05, బిసి-09, జనరల్ 8 స్థానాలు ఉన్నాయి.

నార్కట్ పల్లి మండలం 29 స్థానాల్లో14స్థానాలను మహిళలకు రిజర్వ్ కేటాయించారు ఎస్సీ- 7, బీసీ-12, జనరల్- 10స్థానాలు ఉన్నాయి.

చిట్యాల మండలం 18 స్థానాలకు 08స్థానాలను మహిళలకురిజర్వ్ కేటాయించారు.ఎస్సి-03, బిసి- 08, జనరల్ -07 స్థానాలు ఉన్నాయి.

రామన్నపేట మండలం 24 స్థానాలకు08 మహిళా స్థానాలను రిజర్వ్ కేటాయించారు. ఎస్సీ-05 ,బీసీ-10, జనరల్ -09 స్థానాలు ఉన్నాయి

నియోజకవర్గంలో సర్పంచి స్థానాలు 126 ఉండగా మహిళలకు 39, బీసీలకు 49, ఎస్సీలకు 28, జనరల్ కేటగిరిలో 49 స్థానాలు రిజర్వు చేశారు.

ఎంపీటీసీ స్థానాలు 75 గాను 34మహిళలకు కేటాయించారు. ఎస్సీలకు 16, బీసీలకు 32, జనరల్ కేటగిరిలో 27 స్థానాలకు రిజర్వు చేశారు. రిజర్వేషన్లు మారడంతో ఇంతకాలం ఆయా పదవులపై గంపెడాశలు పెట్టుకున్న నాయకులు నిరాశకు గురయ్యారు. రిజర్వేషన్ల ద్వారా కొత్త వారికి అవకాశాలు వస్తుండటంతో వారిలో ఆశలు పెరిగాయి. ప్రజలు ఎవరికి తీర్పు ఇవ్వనున్నరో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది


## ఘనంగా టిజీపీఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలిలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరి యాదయ్య ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి చిలుముల సంజీవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. అనంతరం చిలుముల సంజీవ్ మాట్లాడుతూ తెలంగా ణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ 2016లో ఆవిర్భవించి రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలిపారు. అలాగే పెద్దపల్లి జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీయనున్న ట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం, గుమ్మడి కుమారస్వా మి, పులిపాక రవీందర్, లంక దాసరి భాస్కర్, గుండేటి శ్రీనివాస్, రామిళ్ళ బాబు, కుమ్మరి తిరుమల్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## దద్దరిల్లిన జాతీయ రహదారి

రాజస్థాన్లో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను తీసుకెళుతున్న ట్రక్కు, మరో ట్రక్కు ఢీకొన్నాయి. దీంతో మంటలు వ్యాపించి గ్యాస్ సిలిండర్లు పేలిపోయి ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ ఘటన జైపుర్-అజ్మేర్ జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనతో సమీపంలోని వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. కొన్ని కిలోమీటర్ల మేర పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అగ్నిమాపక సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు.

# బిఆర్ అంబేడ్కర్ కు నిజమైన వారసుడు,బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కు నిజమైన వారసుడిగా,బహుజన సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం అని చెప్పవచ్చు.

బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ సిక్కు చమార్ కులస్తులైన తేల్సింగ్, బిషన్సింగ్ కౌర్‌లకు మార్చి 15, 1934 పంజాబ్ రాష్ట్రంలో రోపార్ జిల్లా కావాస్పూర్ గ్రామంలోజన్మించాడు. తన 31వ ఏటనే అంబేద్కర్ రచించిన 'కుల నిర్మూలన ' గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడు. తన తల్లికి ముప్పైపేజీల ఉత్తరం రాస్తూ 'ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను. నా కోసం మీరు వెతకవద్దు' అంటూ బయటికి వెళ్లి, చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదు.

1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు. 'ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు. ''కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటుకు, అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను ఉసిగొల్పాడు.భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేశాడు. రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలనుకున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయాడు.. రక్తపు బొట్టు నేలరాలకుండానే భారతదేశంలో బ్యాలెట్ పద్ధతిలో రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించాడు. ''ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు."ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించాడు. సాంస్కృతిక ఉద్యమానికి తెరలేపారు.

సామాజిక విప్లవకారులైన గౌతమ బుద్ధుడు, మహాత్మాజ్యోతిరావు ఫూలే, సంత్ రవిదాస్, ఛత్రపతి సాహుమహారాజ్, డా బీఆర్ అంబేత్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగు రు, సావిత్రీబాయి ఫూలే జీవిత చరి త్రలు, వారి త్యాగాలను గురించి ప్రజల మధ్య చర్చించే వారు. దేశానికీ కావల సింది వక్తలు కాదు సమీకరించేవారు కావాలని నొక్కి చెప్పేవారు. దళిత బహుజనుల విముక్తికి పరిష్కారం రాజ్యాధికారమేనని నమ్మాడు.

లక్ష్య సాధనకు ఉద్యోగం ఆటంకంగా ఉందని భావించి సైంటిస్ట్ ఉద్యోగం వదిలేసాడు. కరపత్రాలు చేతబట్టుకుని పల్లెలవైపు నడిచాడు. కాన్షిరామ్ గారి రాజకీయ పోరాటానికి ఢిల్లీ వేదికయ్యింది. కాన్షిరామ్ దృష్టి ఢిల్లీ పీఠం మీదనే ఉండేది. కాబట్టి సైకిల్ యాత్రలు ఎక్కడ నుంచి మొదలుపెట్టినప్పటికీ చేరుకునేది ఢిల్లీకే.

ఉద్యమానికి అవసరమైన నిధులకోసం ఉద్యోగులను సమీకరించాడు. వారితో బామ్ సెప్‌ను 1978లో ప్రారంభించాడు."నీవు జన్మించిన సమాజానికి బదులుగా కొంత ఇవ్వు" అనే నినాదంతో సుమారు 20 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉద్యోగులను సమీకరించాడు.చెప్పులుకుట్టేవారు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు నెలజీతంలో నుంచి, రోజువారీ పనిలో నుండి కొంత దాచిపెట్టి ఇచ్చిన డబ్బును సమీకరించాడు. దళిత్ శోషిత సమాజ్ సంఘర్షణ సమితిని 1981లో ప్రారంభించి బహుజనులందరిని ఏకం చేసాడు. అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14 , 1984 లో బహుజన సమాజ్ పార్టీ అనే రాజకీయ పార్టీని రూపొందించి, బహుజనులకు రాజ్యాధికార దిశను కల్పించాడు.

బహుజన రాజ్యాధికారం అనే సమరంలో కార్యకర్తలు నిజాయితీ పరులుగా, ప్రజలకు విధేయులుగా ఉండాలని చెప్పేవారు. ఎప్పుడు కూడా ఎవరికి లొంగిపోకూడదని నొక్కి చెప్పేవారు.

విధేయత, లొంగిపోవడం వేరు వేరు అర్థాలు. విధేయత అనేది ప్రజలపట్ల నిబద్దత కాగా లొంగి ఉండటం బానిసత్వం అని అనేవారు. కాన్షిరామ్ మాటలతో పాటు ఆచరణకు ప్రాధాన్యతనిచ్చేవాడు.ఈ సమాజానికి కావలసింది త్యాగధనులు అని అనేవాడు. ప్యాంటు చొక్కా వేసుకునీ, విజ్ఞానవంతులు పల్లెలకు వెళ్లి తమ సమాజమును ఏకం చేయాలనీ కాన్షిరామ్ ఆచరించి చూపించిన కాన్షిరామ్ అక్టోబర్ 9, 2006న గుండెపోటుతో న్యూఢిల్లీలో మరణించాడు. ఆయన మరణం బహుజన సిద్ధాంతానికి తీరని లోటు.

# అంతర్జాతీయ విప్లవ కెరటం చేగువేరా

## -సామ్రాజ్య వాదానికి సింహస్వప్నం చే

## -నేడు ఆయన 58వ వర్ధంతి




క్యూబా సోషలిస్టు విప్లవంలో తరతరాలుగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు చేగువేరా. సామ్రాజ్య వాదానికి సింహస్వప్నంగా నిలిచాడు. అందుకే గొప్ప విప్లవకారుడయ్యాడు. 1928లో అర్జెంటీనాలో రోసిరోలో జన్మించాడు. ఇంజనీరింగ్ విద్య చదువుతున్నప్పుడు వ్యాధిగ్రస్తుల బాధలను చూసి చలించిపోయిన చేగువేరా ఇంజనీరింగ్ విద్యని మధ్యలో నిలిపివేసి బ్యూనస్ ఎయిర్స్‌లో వైద్యవిద్య అభ్యసించాడు. చదువు పూర్తయ్యాక లాటిన్ అమెరికా అంతటా పర్యటించాడు. ఉత్తర అమెరికాలో రైతులు, బొగ్గుగని కార్మికులు పీడిత తాడిత ప్రజల దుర్భరమైన జీవితాలను, నరకయాతన చూసి చలించిపోయాడు. అమెరికా సిఐఎ ప్రోద్బలంతో జాకబ్ అర్బంజ్ ప్రభుత్వాన్ని కూల దోసిన తీరు చేగువేరా ప్రత్యక్షంగా కళ్ళారా చూసాడు. మెక్సికో వెళ్లి నియంత బాటిస్టాను కూలదోసేందుకై పోరాడుతున్న క్యూబా విప్లవకారులతో అక్కడే పరిచయాలు పెంచుకున్నాడు. 1955 జూలైలో చేగువేరా ఫీడల్ కాస్ట్రోను కలుసుకున్నాడు. కాస్ట్రో వ్యక్తిత్వం ఆయనకు ఎంతో నచ్చింది. వారితో పాటు పోరాటంలో చేరాడు. క్యూబనే?ల అతనికి 'చే' అని పేరు పెట్టారు. అర్జెంటీనాలో ఆత్మీయులను ప్రేమగా పిలిచే పేరు అది. 1955 ఆగస్టు 19న చేగువేరా హిల్డా గజ్యా అనే ఆర్థికవేత్తను వివాహం చేసుకున్నాడు. చేగువేరా క్యూబా విప్లవకారులతో కలిసి విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1958 డిసెంబర్ చివరకు తిరుగుబాటు సేనలు శాంతా క్లారా పోరాటంలో విజయం సాధించారు. ఇది గొప్ప మలుపు తిప్పింది. 1959 జనవరి ఒకటవ తేదీన క్యూబా దేశంలో నూతన సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. చేగువేరా క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల గల గొప్ప సిద్ధాంతకర్త. ఆస్తమా అనునిత్యం వేధిస్తున్నా విప్లవోద్యమంలో వెనకడుగు వేయలేదు. 1959 క్యూబా విప్లవ అనంతరం చేగువేరా క్యూబా ప్రభుత్వంలో అనేకమైన కీలక పదవులు సమర్ధవంతంగా నిర్వహించాడు. 1965 తరువాత క్యూబా కమ్యూనిస్టు పార్టీగా అవతరించింది. 1965లో ఆఫ్రికా వెళ్లి కాంగోలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. కాంగోలో పాట్రిస్‌లు ముంబా నాయకత్వాన ప్రగతిశీల ప్రభుత్వం ఏర్పడితే అమెరికా దాన్నికూలదోసి ఆయనను హత్య చేయించింది. 1966 నవంబర్‌లో మారువేషంలో ఐరోపా మీదుగా బొలీవియా బయలుదేరి వెళ్లాడు. బొలీవియా వెళ్లే ముందు ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా ప్రజల సంఘీభావ సంస్థను ఉద్దేశించి చేగువేరా ఒక సందేశాన్ని పంపించాడు. చిలీ అర్జెంటీనా, పరుగ్వే సరిహద్దులో గెరిల్లా స్థావరం ఏర్పరుచుకున్న చేగువేరా బొలీవియా సైనిక ప్రభుత్వంపై 11 మాసాలపాటు విప్లవ పోరాటం సాగించాడు. ఆయన టీంలోని యాభైమందిలో 17మంది క్యూబన్లు ఉండేవారు. చేగువేరా ఎక్కడినుంచి పోరాడుతున్నది ఎవ్వరికీ తెలియదు. చేగువేరా క్యూబా రాయబారిగా, రష్యా, చైనా తదితర అనేక దేశాలు పర్యటించిన ఆయన భారత్‌ను పర్యటించారు. ఆనాటి ప్రధాని నెహ్రూను కలుసుకున్నాడు. బానిసత్వంలో మగ్గిపోతున్న బొలీవియన్లకై పోరాటం చేయాలని చేగువేరా నిర్ణయించుకున్నాడు. చేగువేరా గెరిల్లాలతో ఒక లోయలో ప్రవేశించారు. దీనిని గమనించిన సైన్యం నలువైపులా లోయని చుట్టుమట్టి చేగువేరాను అతి దారుణంగా కాల్చి చంపారు. 1967 అక్టోబర్ 9న అమరుడైనాడు. 39ఏళ్ళకే ఆ విప్ల వజ్యోతి ఆరి పోయింది ."'మీరు నన్ను చంపడానికి ఇక్కడ ఉన్నారని నాకు తెలుసు .కాట్ కవార్డ్.మీరు ఒక వ్యక్తిని మాత్రమే చంపుతున్నారు"అని తనను చంపినా విప్లవం ఆగి పోదని ధైర్యం గా చెప్పాడు .

చేగువేరా ప్రాణాలు కోల్పోయినా అనంతరం ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. 1997 లో అక్టోబర్ 17 న చేగువేరాను క్యూబా శాంతా క్లారా లో మళ్ళీ గౌరవం గా సమాధి చేశారు.

# గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించండి

## నిర్వాసిత ప్రాంత ప్రజల పట్ల సింగరేణి సంస్థ చిన్న చూపు సరికాదు ...

## స్వతంత్ర జడ్పిటిసి అభ్యర్థి పాల్వంచ దుర్గ

భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు సింగరేణి ప్రభావిత గ్రామ మైన పెద్దపల్లి లో గిరిజన ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో సింగరేణి సంస్థ పూర్తిగా వైఫల్యం చెందిందని, స్వతంత్ర జడ్పిటిసి అభ్యర్థి పాల్వంచ దుర్గ విమర్శించారు. ఈ మేరకు ఆమె బుధవారం ఆమె రామానుజవరం పంచాయతీ



పరిధిలోని పెద్దపెల్లి సింగరేణి భూ నిర్వాసిత గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకుని మాట్లాడారు. ఓపెన్ కాస్ట్ నిర్మాణంలో భాగంగా తమ భూములన్నీ తీసుకొని, తమకు సరైన నష్టపరిహారం చెల్లించ లేదని, తమకు కూడు గూడు కల్పించకుండా సింగరేణి సంస్థ తమకు అన్యాయం చేసిందని బాధితులు కన్నీటి పర్యాంతమై దుర్గకు తమ గోడునువినిపించారు. అనంతరం దుర్గ మాట్లాడుతూ పెద్దిపల్లి గిరిజన గ్రామం పట్ల సింగరేణి సంస్థ సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. లక్షలాది రూపాయలతో భూ నిర్వాసిత గ్రామాలకు సదుపాయాలు కల్పిస్తున్నామని చెబుతున్న సింగరేణి అధికారులు పేద గిరిజన ప్రజలు నివాసం ఉండే గ్రామంలో మాత్రం కనీస మౌలిక వసతులు కల్పించలేదని మండిపడ్డారు. గిరిజన ప్రజలంటే సింగరేణి అధికారులకు చిన్న చూపా అని ఆమె ప్రశ్నించారు. అమా య క ఆదివాసి గిరిజనుల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, ఇంటి సౌకర్యం, కరెంట్ సౌకర్యం కల్పించాలని, గ్రామంలో రోడ్లు వేయించాలని, విద్యార్థులు చదువుకోవడానికి సింగరేణి సంస్థ స్కూల్ ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో నిరుద్యోగ యువతకు సింగరేణి మెడికల్, వీటిసి చేపించి ఓబీ కంపెనీలలో ఉపాధి కల్పించాలని, సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె కోరారు.

# బుట్టాయగూడెం మండలంలో టిప్పర్లు తో అక్రమ మట్టి తోలకాలు

ఏలూరు బుట్టాయగూడెం మండలంలో మట్టి తోలకాలు యాథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాఫియా రెచ్చిపోతోంది. నూతి రామన్నపాలెం గ్రామ సమీపంలో నుంచి బేస్మెంట్లో లేఅవుట్ లోకి అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నాయి. పర్మిషన్ ఉన్నాయంటూ అందరిని మభ్యపెడుతున్నరు. అధికారులు. నాయకులు. మాకు అండదండలు ఉన్నాయని అంటున్న మట్టి మాఫియా అంటోంది. ఇన్ని రోజులు భారీ తోలకలు తోలుతున్న రెవెన్యూ శాఖలో ఉన్న ఆ విఆర్ఓ ఎందుకని చర్యలు తీసుకుంటలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అధికారులకు ఆ వీఆర్వో ఎందుకని సమాచారం ఇవ్వటలేదు.? ??ఇకనైనా అధికారులు స్పందించి ఆ అక్రమ మట్టి మాఫియా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని. స్థానికులు కోరుకుంటున్నారు.

# పెదగంట్యాడ లో ఉద్రిక్త వాతావరణం

విశాఖపట్నం బుధవారం నాడు పెదగంట్యాడలో ఉద్రిక్తత నెలకొంది. అందోళనతో పబ్లిక్ హెయరింగ్ సభా ప్రాంగణం దద్దరిల్లింది. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కు భారీ ఎత్తున వ్యతిరేకత ఎదురయింది. ఆందోళనలో నిర్వాసిత గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గోన్నారు. సభ వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలను విసిరికొట్టారు. పోలీసులకు, ఆందోళన కారులకు మధ్య తోపులాట జరిగింది. సిమెంట్ ఫ్యాక్టరీ ని రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలంటూ డిమాండ్ చేసారు.

# జగన్ నర్సీపట్నం పర్యటనను అడ్డుకుంటాం దళిత సంఘాలు

నర్సీపట్నంలో రేపటి జగన్ పర్యటనను అడ్డుకుంటామని దళిత సంఘాలు హెచ్చరించాయి. జగన్ నర్సీపట్నం వచ్చేముందు దివంగత డా. సుధాకర్ తల్లికి, కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైద్యుడినే కాపాడలేని వారు మెడికల్ కాలేజ్ కడతానంటే నమ్మబోమన్నారు. డా. సుధాకర్ మృతిపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని కోరారు.

# మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన పూసల సంఘం



మంథని పూసల సంఘం భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి బుధవారం మంథని అంబేద్కర్ చౌక్ లో క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పూసల సంఘం తాజా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత ఒక శ్రీధర్ బాబుకి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోలా తిరుపతి, ఉపాధ్యక్షులు పట్టం తిరుపతి, మంథని పూసల సంఘం ప్రధాన కార్యదర్శి కావేటి సమ్మయ్య, కోశాధికారి కావేటి శ్రీనివాస్, కార్యదర్శి చేని రవి,గుంటుపల్లి సతీష్, కావేటి పెద్ద సమ్మయ్య, కావేటి సారయ్య,కావేటి రాంబాబు, ముద్ర కోలా రమేష్ లతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

విజయవాడ ప్రముఖ ఫుడ్ సేఫ్టీ సంస్థ జీఎం ఫుడ్ ప్రొడక్ట్స్ కంపెనీలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు జరిపారు. నాసిరకం ఫుడ్ ప్రొడక్ట్ ఉన్నాయన్న సమాచారంతో అధికారులు సోదాలు జరిపారు. కాలం చెల్లిన ,ప్రమాదకర రసాయనాలు కలిపిన పదార్థాలు గుర్తించారు. పలు ఉత్పత్తులను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సమాచారం. కేక్స్, చాక్లెట్స్, బిస్కెట్స్, బాదం పౌడర్స్, టీ పౌడర్స్ స్వాధీనం చేసుకున్నారు. ఫుడ్ లైసెన్స్ లేకుండా ఎటువంటి అనుమతులు లేకుండా కాలం చెల్లిన ఉత్పత్తులను అమ్ముతున్నట్లు గుర్తించారు.

## అడ్లూరి నాకు సోదరుడి లాంటి వారు
## మంత్రి పొన్నం

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనకు సోదరుడి లాంటి వారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇటీవల వివాదాస్పదమైన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తాను లక్ష్మణ్ పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని, కొందరు రాజకీయ దురుద్దేశంతో వక్రీకరించారని చెప్పారు. తమ స్నేహబంధం బలమైనదని.. తమ మధ్య ఉన్న అపార్థాలు తొలగిపోయాయని ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాముల కలకలం



తాండూరు.. యాలాల మండలం అక్కంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాముల కలకలం రేపింది. బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో రెండు పాములు సంచరించడంతో గుర్తించిన విద్యార్థులు స్థానికులు వాటిని పట్టుకొని చంపేశారు. పాఠశాల ఆవరణలో చుట్టుపక్కలో చెత్తాచెదారం పేరకపోవడం, చుట్టూ మురికి ఉండటంతో పాములకు ఆవాసంగా మారాయిని స్థానిక గ్రామస్తులు పేర్కొంటున్నారు. విద్యార్థుల భయభ్రాంతులకు గురయ్యారు.

## సీజేఐ పై దాడిని ఖండించిన విద్యుత్ ఎస్సి, ఎస్టీ సంఘం

హైదరాబాద్ భారత ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సి, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖండించింది. ఈ దాడి న్యాయవ్యవస్థ గౌరవం , రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడితో సమానం అని సంఘం ప్రధాన కార్యదర్శి మేడి రమేష్ అన్నారు. హైదరాబాద్ ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్ లోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళనకు దిగిన ఉద్యోగులు... దాడికి పాల్పడిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఇటువంటి విద్వేషాలు మన ప్రజాస్వామ్య దేశంలో స్థానం లేదని మేడి రమేష్ అన్నారు. ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలన్నారు. దాడికి పాల్పడిన న్యాయవాది ఆర్ఎస్ఎస్ కు చెందిన వ్యక్తి అని... సనాతన ధర్మమంటే చట్టపరమైన విధానాన్ని గౌరవించడమని గుర్తు చేశారు. హింసాత్మక చర్యలకు సనాతన ధర్మంలో స్థానం లేదని... దాడికి పాల్పడిన న్యాయవాదిని కఠినంగా శిక్షించి , భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఓయూలో మాల విద్యార్థుల నిరసన

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ పై అదే పార్టీ కి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మాల సంఘాల నాయకులతో, మాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రులు గాని, ఎమ్మెల్యేలు కానీ ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజా పాలన కొనసాగిస్తూ ఒక మంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి భాష మాట్లాడితే రేపు తెలంగాణ సమాజం మీ గురించి ఏ విధంగా అర్థం చేసుకుంటుంది. మీ భాషను మార్చుకోవాలి అన్నారు. బేషరతుగా పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన పత్రికా సమావేశంలో మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ అయిపోయింది అని మాట్లాడటం చాలా బాధాకరం. ఈ వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మందాకృష్ణకు నచ్చింది తప్పా మిగతా 58 కులాలు విద్యా, ఉద్యోగ రంగాలలో నష్టపోతున్నారని మండిపడ్డారు.

## నేషనల్ హైవే పనులకు బ్రేక్
## పనులను అడ్డుకున్న సబ్ కాంట్రాక్టర్లు

వికారాబాద్ సాన్సాన్ రైల్ టెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయం ముందు సబ్ కాంట్రాక్టర్ల ఆందోళనకు దిగారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కార్యాలయానికి తాళం వేసారు. భూత్పూర్ నుండి మనికెళ్ళి వరకు నూతనంగా చేపట్టిన 167 వ జాతీయ రహదారి నిర్మాణ పనులను సబ్ కాంట్రాక్టర్లు అడ్డుకున్నారు. తమకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వికారాబాద్ జిల్లా యాలాల మండలం లక్ష్మీనారాయణ చౌరస్తా లోగలసాన్సాన్ రైల్ టెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయం ముందు ధర్నాకు దిగి ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారి నిర్మాణాన్ని ప్రధాన కాంట్రాక్టర్ అయినా సాన్సాన్ రైల్ టెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దక్కించుకుంది. అయితే సబ్ కాంట్రాక్టర్లు వివిధ విభాగాలలో పనిచేసేందుకు సబ్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పింది. దీంతో గత సంవత్సరం నుండి ఆరు నెలల ఒక్కొక్క కాంట్రాక్టర్లకు సుమారు కోట్లలో బిల్లు చెల్లించవలసి ఉంది. దీంతో రావలసిన బిల్లులు రాకపోవడంతో సబ్ కాంట్రాక్టర్లైన 20 మంది సబ్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగి కార్యాలయానికి తాళం వేసి ధర్నాకు దిగారు. తమకు వెంటనే బిల్లులు చెల్లించాలని లేదంటే ఆత్మహత్యే శరణ్యమని సబ్ కాంట్రాక్టర్లు వాపోయారు.

రేవంత్ రెడ్డి.. సొంత జిల్లా వికారాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించు

## జీతాలు ఇవ్వక, ఉద్యోగాలు మానేసే పరిస్థితి వారికి కల్పించడం దుర్మార్గం
## మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం



హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లో 9 నెలలుగా జీతాలు రాక ఇంటర్ కళాశాల గెస్ట్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

బతుకమ్మ, దసరా పండుగలు కూడా జరుపుకోకుండా లెక్చరర్లు పస్తులు ఉండేలా చేసిన పాపం ఈ పాపిష్టి కాంగ్రెస్ ప్రభుత్వానిది. నెలల తరబడి జీతాలు పెండింగ్ లో ఉంటే వారి బతుకు ఎలా సాగుతుంది, కుటుంబ పోషణ ఎలా జరుగుతుంది. అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో, ఓపిక నశించి కళాశాలలకు వెళ్లకూడదని నిర్ణయించున్నారు. లెక్చరర్లు కళాశాలలకు వెళ్లకుంటే విద్యార్థులకు పాఠాలు ఎవరు చెబుతారు? సిలబస్ ను ఎవరు పూర్తి చేస్తారు? మీ నిర్లక్ష్యం వల్ల లెక్చరర్లే కాదు, విద్యార్థులు నష్టపోవాల్సి వస్తున్నది.

పాఠాలు చెప్పే గురువులకే గౌరవం ఇవ్వని ప్రభుత్వం..ఇక విద్యార్థుల భవిష్యత్తు గురించి ఎలా ఆలోచిస్తుంది? సీఎం సొంత జిల్లాలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోని గెస్ట్ లెక్చరర్ల వేతనాల పరిస్థితి ఇంకెంత దారుణమో ఊహించుకోవచ్చని అన్నారు.

రేవంత్ రెడ్డి గారూ.. కోతలు కోయడం ఆపేసి, ఉద్యోగులకు జీతాలు చెల్లించడంపై దృష్టి సారించండి. మీ సొంత జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఇంటర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్ల వేతనాలు వెంటనే విడుదల చేసి, మీ పరువు కాపాడుకోండని అన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు ప్రగడ గణేష్‌కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 1,00,000/- జరిమానా

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి (చోడవరం), అక్టోబర్ 8: గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు ప్రగడ గణేష్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు1,00,000/- జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో ఇంకా 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్ష విధిస్తూ, చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ ఈరోజు తీర్పు వెలువరించారు.

కేసు నేపథ్యం: 2015 నవంబర్ 11న ఉదయం 10 గంటల సమయంలో, చోడవరం పోలీస్ స్టేషన్‌కు చెందిన అప్పటి ఎస్సై బి.రమణయ్య సిబ్బందితో కలిసి చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద పక్కా సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో, వడ్డాది గ్రామం వైపు నుండి నిందితుడు ప్రగడ గణేష్ ఒఆ 05 ఒఖ 2799 నంబరు గల కారులో 5 గోనె బస్తాలలో 100 కిలోల గంజాయి రవాణా చేస్తున్నాడు. పోలీసులు రావడాన్ని గమనించిన నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటపడి పట్టుకుని చోడవరం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 153/2015 కింద కేసు నమోదు చేశారు.దర్యాప్తులో నిందితుడు పాడేరు పరిసర ఏజెన్సీ ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, గోనె బస్తాలలో నింపి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు రవాణా చేస్తున్నట్లు తేలింది. పోలీసు బృందం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది.ఈ కేసులో అప్పటి ఎస్సై బి.రమణయ్య సమగ్ర దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు, వాదనల ఆధారంగా న్యాయస్థానం ఈ రోజు పైశిక్షను విధించింది.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, గంజాయి కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పోలీసు శాఖకు విజయంగా అభివర్ణిస్తూ, ఈ కేసులో కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై బి.రమణయ్యకి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావుకి, చోడవరం పోలీసులకు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## జగన్ పర్యటనకు 18 కండిషన్లతో పోలీసులు అనుమతి ఇచ్చారు: గుడివాడ అమర్నాథ్
## జగన్ నర్సీపట్నం పర్యటనకు షరతులతో కూడిన పోలీసుల అనుమతి
## పోలీసులు సూచించిన మార్గంలోనే పర్యటనకు వైసీపీ అంగీకారం

ప్రభుత్వం కావాలనే అడ్డంకులు సృష్టిస్తోందన్న మాజీ మంత్రి అమర్నాథ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ చేపట్టనున్న నర్సీపట్నం పర్యటనకు పోలీసులు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేశారు. అయితే, వైసీపీ ప్రతిపాదించిన పర్యటన మార్గాన్ని తిరస్కరించి, 18 నిబంధనలతో ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల సూచనలకు వైసీపీ నాయకత్వం అంగీకరించడంతో, కొత్త రూట్‌లోనే పర్యటన జరగనుంది.ఈ వ్యవహారంపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే జగన్ పర్యటనకు ఆటంకాలు కల్పిస్తోందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులను జగన్ కలవకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే పోలీసులు రూటు మార్చారని ఆయన విమర్శించారు. పర్యటన ఏర్పాట్లు, భద్రతకు సంబంధించి తాము పలుమార్లు పోలీసులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, వారు తమ ప్రతిపాదనను కాదని వేరే మార్గంలో అనుమతి ఇచ్చారని తెలిపారు.పోలీసులు జారీ చేసిన తాజా రూట్ మ్యాప్ ప్రకారమే జగన్ పర్యటన కొనసాగుతుందని అమర్నాథ్ స్పష్టం చేశారు. మార్గమధ్యంలో స్టీల్ ప్లాంట్ కార్మికులు, నిర్వాసితులు జగన్‌ను కలుసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, బల్క్ డ్రగ్ పార్క్ సహా రాష్ట్రానికి సంబంధించిన అన్ని కీలక సమస్యలపై తమ పార్టీ వైఖరి ఎప్పుడూ స్పష్టంగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# సంక్షేమ గురుకులాలకు తాళాలు వేసే దుస్థితి దుర్మార్గం: కేటీఆర్



గురుకులాల అద్దె బకాయిలు చెల్లించకపోవడం సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతకు నిదర్శనంయావత్ దేశానికే తలమానికంగా నిలిచిన తెలంగాణ సంక్షేమ గురుకులాలకు అద్దె బకాయిలు పేరుకుపోయి, చివరికి భవనాలకు తాళాలు వేసే దుస్థితి రావడం అత్యంత దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. గురుకులాల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, చేతకానితనానికి నిదర్శనమని మండిపడ్డారు.విద్యాశాఖను తన వద్దే పెట్టుకున్న ముఖ్యమంత్రి, గురుకుల భవనాలకు ఏకంగా ఏడాది కాలం నుంచి అద్దె బకాయిలు చెల్లించకపోవడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ అత్యుత్తమ వ్యవస్థను కుప్పకూల్చి, కేసీఆర్ గారి ఆనవాళ్లు చెరిపేయాలన్న కుట్రలో భాగంగానే సీఎం రేవంత్ ఇదంతా చేస్తున్నట్టు అనుమానం కలుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవితవ్యాన్ని అంధకారంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి, సంక్షేమ గురుకులాలను కూడా సమాధి చేసే పన్నాగం చేస్తే సహించే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు అగ్రవర్ణ పేదలకు కార్పొరేట్ స్థాయి విద్యనందించిన రెసిడెన్షియల్ వ్యవస్థను బలిపెడితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఈ విషయం గుర్తుపెట్టుకుంటే మంచిదని ఘాటుగా వ్యాఖ్యానించారు. రెండేళ్ల నిండకుండానే రెండున్నర లక్షల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి, కనీసం గురుకులాల అద్దె కిరాయి కూడా కట్టకుండా, ఆ సొమ్ముతో ఎవరి జేబులు నింపుతున్నారో తక్షణమే లెక్కలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై కర్నూలు జిల్లా కలెక్టర్ తో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

అమరావతి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి, జిల్లా ఆర్ ఓ బీ శాఖ ఎస్ ఈ, ఈఈ లతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష సమావేశం జరిపారు. ప్రధాని పర్యటన వేళ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని ఆర్ ఓ బీ అధికారులకు మంత్రి ఆదేశం ఇచ్చారు. ఎక్కువగా ట్రాఫిక్ ఉండే ప్రాంతాలను ముందస్తుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఆర్ ఓ బీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జాతీయ రహదారుల్లో అకస్మాత్తుగా ట్రాఫిక్ స్తంభించిపోయే సమస్యలను అధిగమించేందుకు.. ప్రత్యామ్నాయంగా ఎస్కేప్ రోడ్డు మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

శ్రీశైలంలో ప్రధాని పర్యటన నేపథ్యంలో, స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి. శ్రీశైలంలో స్థానికంగా రహదారుల మరమ్మతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి. అవసరమైతే, ఇతర జిల్లాల ఆర్ ఓ బీ శాఖ అధికారులను ఉపయోగించుకుని, సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# మీడియా సెంటర్ (ఎంసిఎంసి) ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు.

జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం పాక్షికంగా కూలిపోవడం కార్యాలయాల తాత్కాలిక మార్పులు ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం 11.09.2025 నాడు భారీ వర్షాల కారణంగా పాక్షికంగా కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఉద్యోగులు , ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశముండటంతో, తాత్కాలికంగా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఉన్న కొన్ని ముఖ్యమైన శాఖల కార్యాలయాలను ఇతర భవనాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

తరలించబడిన కార్యాలయాల వివరాలు ఇవే:

1. జిల్లా కలెక్టర్ కార్యాలయం
 పాత కలెక్టరేట్ కాంప్లెక్స్, ఆదిలాబాద్
2. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) & అదనపు కలెక్టర్ (ఎల్బీ)
 పెన్ గంగ భవన్, ఇరిగేషన్ శాఖ భవనం, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా
3. కలెక్టరేట్ విభాగాల కార్యాలయాలు (AO నుండి H వరకు)
 పెన్ గంగ భవన్, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా
4. జిల్లా ట్రెజరీ కార్యాలయం
 పాత కలెక్టరేట్, ఆదిలాబాద్
5. జిల్లా ప్రజాసంబంధాల కార్యాలయం (DPRO)
 పాత కలెక్టరేట్, ఆదిలాబాద్
6. అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయం
 పాత కలెక్టరేట్, ఆదిలాబాద్
7. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం కలెక్టరేట్ లోని జిల్లా సబ్ జైలు ప్రాంగణం, పాత కలెక్టరేట్
8. తహశీల్దార్ (అర్బన్) కార్యాలయం
 జిల్లా పరిషత్ కార్యాలయం, ఆదిలాబాద్
9. జిల్లా పౌర సరఫరాల కార్యాలయం
 రోడ్లు మరియు భవనాల (R&B) శాఖ కార్యాలయం
10. ఎస్బిఐ బ్రాంచ్, పాత కలెక్టరేట్ లో

ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఈ కార్యాలయ మార్పులను గమనించి, సంబంధిత శాఖల సేవల కోసం తాజా చిరునామాల వద్ద సంప్రదించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా విజ్ఞప్తి చేశారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## నిరంతర సీసీ కెమెరాలతో స్ట్రాంగ్ రూమ్ వద్ద పర్యవేక్షణ

## జిల్లాలోని ఖమ్మం రూరల్, మధిర, తల్లాడ స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజాబలం)** ఖమ్మం ఎన్నికల నియామవళి అనుసరించిస్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు, పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్







మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తల్లాడ మండలం రెడ్డిగూడెం లోని జ్యోతి జూనియర్ కాలేజ్ లలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సంబందించిన స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ హాల్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు కలెక్టర్ సూచించారు మొదటి విడతలో నిర్వహించే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ హాల్స్ స్ట్రాంగ్ రూమ్స్ లోపల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు, రిసెప్షన్ కౌంటర్స్ నిర్వాహణ, కౌంటింగ్ హాల్ లోపల జాలీతో పెన్సింగ్, ఎలక్షన్ సిబ్బందికి, మంచినీటి, భోజన వసతులు, బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే బస్సుల ట్రాఫిక్ నియంత్రణ, స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు పకడ్బందీగా నియమించాలని, పోలీసు కంట్రోల్ ద్వారా నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ, మీడియా సెంటర్, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా వసతులు సమకూర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బోనకల్ మధిర ఎర్రుపాలెం మూడు మండలాలు సత్తుపల్లి మధర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాల నందు పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మూడు మండలాలు, రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల నందు ఏన్కూర్ తల్లాడ కల్లూరు మూడు మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారుఈ పర్యటనలో కల్లూర్ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో దీక్షా రైనా డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు ఖమ్మం ఆర్డీవో నరసింహారావు ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి తహసీల్దార్లు కరుణాకర్ రెడ్డి రాంప్రసాద్ ఎంపీడీవోలు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/పట్టణంలోని ఐటిఐ సమీపంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసీ)ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా సందర్శించారు,ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీ సెంటర్లో కొనసాగుతున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక శిక్షణను పరిశీలించారు,విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు,కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు,నేటి కాలంలో సాంకేతిక నైపుణ్యం కలిగినవారి కే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు,ఏటీసీ లో అమలవుతున్న కోర్సులు, అధునాతన మిషనరీలు, అభివృద్ధి పనులపై వివరాలను సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు,ఏటీసీ ద్వారా అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు,ఈ సందర్శనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు నెలలు జీతాలు రాక గురుకుల టీచర్ల ఇబ్బందులు జీతాల విడుదలకు విజ్ఞప్తి




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8** హుజూరాబాద్ మండలంలోని పలు తెలంగాణ గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెసియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలెజి (గర్ల్స్) లో పని చేస్తున్న పార్ట్ టైం , ఔట్ సోర్సింగ్ టీచర్లు గత మూడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ టీచర్లు తమ ప్రిన్సిపాల్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం పార్ట్ టైమ్,టీచర్సు మాట్లాడుతూ

మేము విధ్యార్థుల భవిష్యత్తు కోసం ఆహర్నిశలు సేవలందిస్తున్నాం అని, రాత్రి చదువు అయిపోయినాక రాత్రి 9 గంటలకు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటు ఇండ్లకు చేరుకుంటున్నామనీ అయినప్పటికి మూడు నెలల జీతాలు రాక కుటుంబాల నిర్వహణ కష్టమైందన్నారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఖర్చులు అన్ని భారమయ్యాయనీ జీతాలు ఆలస్యమవడం వలన మానసిక ఒత్తిడికి గురవుతున్నామన్నారు. ప్రతినెలా సకాలంలో జీతాలు విడుదల అయ్యేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ రెసిన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (టీజిఎస్డబ్లుఆర్ఈఐఎస్) అదికారులు జోక్యం చేసుకోవాలని అని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు సకాలంలో విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇందిరా, నర్మదా, నిరోషా, స్వప్న, ప్రశాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల విధుల్లో సమయపాలన కీలకం

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు విధిగా పాటించాలి.

## స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై శిక్షణ

## చంద్రశేఖర్, అదనపు కలెక్టర్.




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/ 2వ స్థానిక ఎన్నికలు 2025 – ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమయపాలన పాటించడం కీలకమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) చంద్రశేఖర్ అన్నారు,బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై మాస్టర్ ట్రైనర్ కృష్ణ ద్వారా కలెక్టరేట్ ఆడిటోరియం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడారు,జిల్లాలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించబడనున్నాయి,ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు,నామినేషన్ల ప్రక్రియలో సమయపాలన కీలకమైన అంశం అన్నారు, రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించడం ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు,పోలింగ్ కేంద్రాల లో ఓటింగ్ ప్రక్రియ కు తగిన ఏర్పాట్లు పరిశీలన,పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం,సర్పంచ్,వార్డు మెంబర్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజున జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సరైన ఏర్పాటు చేయడం తదితర ఏర్పాట్లను ఎన్నికల విధిగా పర్యవేక్షించాలన్నారు,ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది తమ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు,ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నామినేషన్ల దాఖలు పరిశీలన ఉపసంహరణ బ్యాలెట్ పేపర్ తయారీ తదితర అంశాలతో రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, శిక్షణ నోడల్ అధికారి రామాచారి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యను అభ్యసించడానికి తమ కష్టాన్ని ఇష్టంగా మార్చి ఎంబిబిఎస్ ఉత్తీర్ణులైన వీరవనితలు





**( ప్రజాబలం) నారాయణఖేడ్ న్యూస్ అక్టోబర్ 8 సంగారెడ్డి జిల్లా :** నారాయణఖేడ్, సిర్గాపూర్ మండల పరిధిలోని, చందర్ నాయక్,తండాకు చెందిన, రుక్మిణి బాయ్,పూసిగ్ నాయక్,దంపతులు, బీద కుటుంబానికి చెందినవారు, జీవనోపాధికై అతి కష్ట తర మైన, జీవితంన్ని, వైద్య ఆరోగ్యశాఖలో బెడ్సోర్సింగ్ ఉద్యోగిగా, విధులు నిర్వహిస్తూ,తమ కుటుంబాన్ని పోషిస్తూ, తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను, అందిచాలన దృఢ సంకల్పంతో, తరచూ తమ కుమారులను విద్యను అభ్యసించాలని, అంటుండేవారు, పుల్ సింగ్ నాయక్ కు ఇద్దరు కుమార్తెలు, అర్చన, అమూల్య , సంగారెడ్డి జిల్లాలోని, సిర్గాపూర్ మండలంలోనీ, చందర్ నాయక్ తాండ్రకు చెందిన వీరు, ఈ తాండకు రాకపోకలకై దారి, లేనటువంటి సమయంలో, విద్యను అభ్యసించడానికి, కష్టాన్ని ఇష్టంగా, ఇరువురు ఉన్నతమైన విద్యను అభ్యసించి, మట్టిలో మాణిక్యంలా, ఎంబిబిఎస్ లో, ఉత్తీర్ణులయ్యారు, అర్చన ఒకటవ తరగతి నుండి రెండో తరగతి వరకు బ్రిలియంట్ స్కూల్ నారాయణఖేడ్, మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు, కాల్ బెస్ట్ గాట్ సిటీ ఎస్టీ జోసెఫ్, సంగారెడ్డి ఇంటర్ శ్రీ చైతన్య, రుద్రారం బ్రాంచ్, టెన్త్ మార్క్స్,9.8,% ఇంటర్ మార్క్స్,979,% నీట్ యూజ్,384,% ఎంబిబిఎస్ గవర్నమెంట్ ఎంబిబిఎస్ గవర్నమెంట్ కన్వీనర్ కోట, నీట్ అరుంధతి మెడికల్ కాలేజ్, దుండిగల్, హైదరాబాదులో ఉత్తీర్ణత సాధించారు, అమూల్య అమూల్య ఒకటవ తరగతి నుంచి 4వ తరగతి బ్రిలియంట్ స్కూల్ నారాయణఖేడ్, ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు, రెసిడెన్షియల్ హుతి కే జహీరాబాద్, టెన్త్ మార్క్స్,9.8%, ఇంటర్ మార్క్స్,989,% నీట్ యూజ్ మార్క్స్,,428,%, ఆల్ ఇండియా ర్యాంక్,158012, ఎంబిబిఎస్,కన్వీనర్ గవర్నమెంట్ కోట, సిటీ గోల్ మెడికల్ కాలేజీ, సూర్యాపేట,లో ఉత్తీర్ణత సాధించారు, ఈ సందర్భంగా తాండవాసులు, బంధుమిత్రులు, వారిని అభినందించారు......

## ఫిర్జాదిగూడ వ్యర్థ పదార్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ పరిశీలన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 08:**ఫిర్జాదిగూడ లోని ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఐఎఎస్ తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా ఐఎఎస్ పరిశీలించారు. బుధవారం ఫిర్జాదిగూడ ప్రాసెసింగ్ ప్లాంట్ లోని తడి చెత్త, పొడి చెత్త ప్రాసెసింగ్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. తడి చెత్తలో ఆహార వ్యర్థాలు, తోట వ్యర్థాలు ఉంటాయి, దీనిని కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా మార్చవచ్చని లేదా బయోగ్యాస్ ఉత్పత్తికి వాడవచ్చని అన్నారు. పొడి చెత్తలో ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహాలు వంటి పునర్వినియోగం చేయగల పదార్థాలను ఏవిధంగా రీసైక్లింగ్ చేస్తున్నారో పరిశీలించారు. ఈ ప్రక్రియ ద్వారా కాలుష్యం నివారించబడుతుందని, వనరుల సమర్థవంతమైన వినియోగం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో ఫిర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం ఇతర మంత్రులు స్పందించాలి రేవా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజాబలం)**ఖమ్మం సుమారు 30 లేదా 40 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసి అన్ని వర్గాల ప్రజలకు తమ వంతు సహకారం అందించిన తమకు ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆ సంఘం డిమాండ్ చేసింది. 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. రిటైర్డ్ అయి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి బకాయిలు చెల్లించకపోవడం వల్ల తమ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పిల్లల పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం, విద్య, ఈఎంఐ, ఆసుపత్రి ఖర్చులు తదితర సమస్యలతో తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక వారి వేదింపులు తట్టుకోలేక మనోవేదన గురవుతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమవి గొంతెమ్మ కోరికలు కావని ఆర్థిక సమస్యలు జీవన్మరణ సమస్యగా మారాయన్నారు. జిపిఎఫ్, ఈ ఎల్ తదితర ఆరు రకాలుగా బకాయిలు ఉన్నాయని అందులో రెండు రకాల మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని మిగిలిన నాలుగు రకాలు తమ వేతనంలో నుంచి కట్ చేసుకుని ఉద్యోగ విరమణ పొందిన తర్వాత అందజేస్తారని తెలియజేశారు. తమ వద్ద కట్ చేసిన సొమ్మును కూడా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెట్టడం దారుణమన్నారు. అనారోగ్యం మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13000 మంది ప్రభుత్వ ఉద్యోగం విరమణ చేసిన వారున్నారు. పెన్షన్ బకాయిలను నెలకు 1000 కోట్ల చొప్పున విడుదల చేయాలని వారు వేడుకుంటున్నారు. తాము ఎవరికి వ్యతిరేకం కాదని రోజు రోజుకు క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థితిలపై తమ ఆవేదనను వ్యక్తం చేసామని వారు తెలిపారు.

ప్రెస్ క్లబ్ సమావేశంలో 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(రేవా) అధ్యక్షుడు సింగారపు జయరాం, ప్రధాన కార్యదర్శి ముప్పల భారతి, రామారావు, లక్ష్మయ్య, నాగేందర్, రామకోటేశ్వరరావు, గోవిందరావు, కృష్ణారావు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లో గల గల శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం రెండు వారాల క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ (సి ఆర్ టి) ప్రోగ్రాం బుధవారం ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమం అక్టోబర్ 8 నుండి 18, 2025 వరకు కొనసాగనుంది ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్య నూతన టెక్నాలజీలపై ఎప్పటికప్పుడు నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో టెక్నికల్ కమ్యూనికేషన్ ఆప్టిట్యూడ్ స్కిల్స్ కోడింగ్ మరియు పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని అని, ఈ శిక్షణ ద్వారా క్యాంపస్ రిక్రూట్మెంట్ల లో విద్యార్థులు కళాశాల విడిచి బయటకు వెళ్ళకముందే అమెజాన్ విప్రో ఇన్ఫోసిస్ టిసిఎస్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగావకాశాలను పొందగలుగుతున్నారు అని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది అని అన్నారు రిసోర్స్ పర్సన్ కొండారెడ్డి సీనియర్ టెక్నికల్ హెడ్ కాయిన్ టెక్నాలజీస్ మాట్లాడుతూ ఈరోజు పరిశ్రమలు కేవలం సబ్జెక్ట్ నాలెడ్జ్‌కే కాకుండా ప్రాబ్లమ్ సాల్వింగ్ టీమ్ వర్క్ మరియు ఇన్నోవేటివ్ థింకింగ్‌పై దృష్టి పెడుతున్నాయి విద్యార్థులు నిరంతరంగా నేర్చుకునే అలవాటు కలిగి




ఉండాలి ఈ ట్రైనింగ్ మీ భవిష్యత్ ఉద్యోగ జీవనానికి పునాది అవుతుంది అని అన్నారు.

కళాశాల డైరెక్టర్ విద్య మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మంచి కంపెనీల్లో స్థిరపడగలరు ప్రతి విద్యార్థి తన నైపుణ్యాన్ని నిరూపించుకోవాలి అని సూచించారు

కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్మెంట్ అనేది విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే వేదిక మాత్రమే కాకుండా కెరీర్‌లో తొలి అడుగు కూడా అని,విద్యార్థులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే మంచి కంపెనీల్లో స్థిరపడగలరు ప్రతి విద్యార్థి తన నైపుణ్యాన్ని నిరూపించుకోవాలి అని అన్నారు ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అకడమిక్ జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా సమానంగా అవసరం అని ఈ సి ఆర్ టి ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి అని అన్నారుఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి డాక్టర్ ప్రణతి డాక్టర్ జ్యోతి శ్రీ కుమార్ పాల్గొన్నారు




## బాణాసంచా పేలుళ్ల సంఘటనపై శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు దిగ్భ్రాంతి

రాయవరం మండలం కొమరిపాలెం గ్రామంలో బుధవారం జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బుధవారం తమిళనాడులో పర్యటనలో ఉన్న తోట త్రిమూర్తులు మీడియాతో మాట్లాడారు. శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా అధికారులకు ఫోన్ చేసి వాస్తవాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరుగురు మరణించడం ఎంతో తీవ్రమైన విషాదం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. సాధారణంగా బాణాసంచా తయారీ కర్మాగారాలకు రెవెన్యూ శాఖ అనుమతులు ఇవ్వడంలో కనీస ప్రమాణాలు పాటించాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకుండా అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . కార్మికులకు భీమ సదుపాయాన్ని కల్పించిన తరువాతే ఇటువంటి సంస్థలకు అనుమతులు జిల్లా యంత్రాంగం ఇవ్వాలన్నారు. ఎక్కడపడితే అక్కడ అనుమతులు ఇవ్వడం వల్ల భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఇటువంటి సంఘటనలో అమాయక కూలీలు మృతి చెందడం వారి కుటుంబాలు వీధిని పడడం జరుగుతుందన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 08 :** ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ,ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల,జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి,129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ,15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ,23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సి.సి. కెమెరాలు,గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు.నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు,ధ్రువపత్రాలు,ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,మండల తహసిల్దార్ రామచందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా సాంకేతిక వృత్తి విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 :** ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అధునాతన సాంకేతిక వృత్తి విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ,ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల,జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి,129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ,15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ,3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ,23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సి.సి. కెమెరాలు,గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు.నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 08 :** ఈ నెల 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ,ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల,జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్ పి టి సి,129 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ,15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ,3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సి.సి. కెమెరాలు,గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న పాఠశాల భవన

పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో ఆర్ఆర్ఎం ఫలితాల విడుదలలో జాప్యం విద్యార్థుల్లో ఆందోళన..రంజిత్ కుమార్



**కూకట్పల్లి(ప్రజాబలం) అక్టోబర్ 08:**జేఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన ఆర్ఆర్ఎం (ఆర్ఆర్ఎం)లకు నెలరోజులు గడిచినా ఇప్పటివరకు ఫలితాలు ప్రకటించకపోవడం విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఫలితాలు అదే రోజు లేదా కొన్ని రోజుల్లో వెబ్‌సైట్‌లో ఉంచబడేవి. అయితే ఈసారి జరుగుతున్న అసాధారణమైన జాప్యం పలు అనుమానాలకు కారణమవుతోంది.

ఆర్ఆర్ఎంకు హాజరైన విద్యార్థులు ప్రస్తుతం అస్పష్టతలో ఉన్నారు. ఫలితాల ప్రకటనలో ఇంతకాలం జాప్యం ఎందుకు జరుగుతోందో విశ్వవిద్యాలయ అధికారులు ఎటువంటి వివరణ ఇవ్వకపోవడం విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.సమాచారం ప్రకారం, ఆర్అండ్‌డీ ( ఆర్%ద%డి) డైరెక్టరేట్‌లో సిబ్బంది మార్పులు, రహస్యత పేరుతో చేపట్టిన చర్యలు ఈ ఆలస్యానికి కారణమై ఉండవచ్చని తెలుస్తోంది. అయినప్పటికీ, విశ్వవిద్యాలయ చరిత్రలో ఇంత పెద్ద జాప్యం ఎప్పుడూ జరగలేదు.

విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యం చూపడం అసహ్యకరమని మేము గట్టిగా ఖండిస్తున్నాము.

మా ప్రధాన డిమాండ్లు:

ఆర్ఆర్ఎం ఫలితాలను వెంటనే ప్రకటించాలి.

ఫలితాల ఆలస్యానికి గల కారణాలను పారదర్శకంగా వెల్లడించాలి. ఈ జాప్యానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రయోగాలు చేయడం అనైతికమని మేము హెచ్చరిస్తున్నాము. వెంటనే చర్యలు తీసుకుని ఫలితాలను ప్రకటించాలని జేఎన్‌టీయూహెచ్ ఆర్అండ్‌డీ డైరెక్టర్ ని,విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులను గట్టిగా కోరుతున్నాము.

## నిరుపేద కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 8:**ఆటో కార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన ఉదారతను చాటుకున్నారు. మందమర్రి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ మారేపెల్లి నాగరాజు గత 7 నెలల క్రిందట గుండెపోటుతో మరణించినాడు. వారికి ఇద్దరు ఆడపిల్లలు అతని కుటుంబం జీవన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు నాగరాజు కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈసందర్భంగా సహకారం అందించిన బియ్యాల ప్రవీణ్ కుమార్ శ్రావణి దంపతులకు ఆటో కార్మిక సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏదుల పురం రాజు డైరెక్టర్ సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, నందిపాటి రవి, పిట్టల రవీందర్, దుర్గాప్రసాద్, డొనేటర్ నేరేటి శ్రీశైలం పాల్గొన్నారు.

## ఒరిస్సా నుంచి బస్సులో వస్తున్న 20 కేజీల గంజాయి స్వాధీనం. ఒడిస్సా కు చెందిన నిందితుడి అరెస్ట్.. పట్టుకున్న గంజాయి విలువ రూ.11 లక్షలు గా ఉంటుందని అంచనా.

నాలుగు బ్యాగుల్లో గంజాయిని నింపుకొని, ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు వచ్చే వోల్వో బస్సులో లోని లగేజ్ బాక్స్ లోను పెట్టి దర్జాగా లోపల ఏసి బస్సులో కూర్చొని హైదరాబాద్ కు వస్తున్న ఒడిస్సా కు చెందిన నాభి నాయక్ అలియాస్ హరి కి సంబంధించిన 20.600 కేజీల గంజాయిని రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గతంలో భారీగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలో ఎస్ఓటి పోలీసులకు పట్టుబడిన నాభిన్ నాయక్ అలియాస్ హరి ఒరిస్సా నుంచి నాలుగు బస్తాల్లో 20 కేజీలకు పైగా గంజాయిని తీసుకువస్తూ ఉన్నాడనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏఈఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ ఇతర సిబ్బందిని కలిసి రామోజీ ఫిలిం సిటీ వద్ద బస్సును నిలిపి తనిఖీలు నిర్వహించి అందులో ఉన్నటువంటి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తూకం వేయగా 20.600 కేజీలుగా ఉన్నట్లు గుర్తించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.11 శ్రీజీనిబమేర ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో ఏఈ ఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ బాలరాజు ఎస్ఐలు వెంకట్ రవి అఖిల్ తో పాటు సిబ్బంది ఉన్నారు. పట్టుకున్న గంజాయిని నిందితుడిని హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ టీంను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాస్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ పి దశరథ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ల అభినందించారు.

## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



బ్రహ్మంగారిమఠం ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథంను భక్తులచే రథోత్సవంను నిర్వహించాము,ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొనిశ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పూజారి, మిథున్ సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, గురు ప్రసాద్ ,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# రోడ్లపై నరక ప్రయాణం భారీ వర్షాలతో రోడ్లన్నీ గుంతల మయం

## ఏ గ్రామానికి వెళ్లిన అదే పరిస్థితి కనిపించని కాంట్రాక్టర్





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (అక్టోబర్ 08 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఇంటి నుంచి బయటికి రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుంది, ప్రభుత్వాలు ఎన్ని మారిన, పని మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది, ఇది ఒక గ్రామమెమో మండలమో అనుకుంటే పొరపాటే, ఆందోల్ నియోజకవర్గంలో అన్ని మండల గ్రామాలలో ఇదే పరిస్థితి, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, నియోజకవర్గంలోని పలు గ్రామాలలో చిన్నచిన్న రోడ్లు వర్షాలకు గుంతల మయమై, ప్రాణాంతకంగా మారాయి, దీనిపై అధికారులు మాత్రం స్పందించడం లేదు, గత (బి ఆర్ ఎస్) ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రజలు(



కాంగ్రెస్) ప్రజాపాలనను తీసుకొని వస్తే, తూతూ మంత్రంగా ఆగమేఘాలమీద, మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీరాజ్, (ఆర్ అండ్ బి) అధికారుల పరిధిలో ఉన్న రోడ్లకు, నిధులు కేటాయించి, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు, వ్యవహరిస్తున్నారు, దీంతో ప్రయాణికులు చేసేదేమీ లేక, శాప నార్థాలు పెట్టుకుంట్టు ప్రయాణిస్తున్నారు, పుల్కల్ మండలంలో మిన్పూర్ చౌరస్తా నుండి సంగారెడ్డి, వెళ్లే దారి, ప్రమాదంగా మారిపోయింది, అంతేకాకుండా పుల్కల్ నుండి జోగిపేటకు వెళ్లే దారి ముదిమాణిక్యం, ఇటికాల, మీదుగా జోగిపేటకు,వెళ్లే దారి అడుగడుగునా గుంతలు ఏర్పడి వాహనదారులకు నానా కష్టాలు, తెచ్చిపెడుతుంది, ఇటీవల పుల్కల్ మండలంలోని పలు గ్రామాలలో రోడ్డును పూర్తిగా తవ్వి కంకర వేసి వదిలేశారు, కాంట్రాక్టర్ కనీసం రోడ్లు చూసిన పాపాన పోలేదు, ఈ రోడ్లపై ప్రయాణించి వెళితే,వెళ్లిన వాహనదారులు, క్షేమంగా ఇల్లు చేరుతారనే నమ్మకం లేకుండా పోయింది, పుల్కల్ మండలం కేంద్రం నుంచి సంగారెడ్డి వెళ్లే డబుల్ రోడ్డు, అలాగే పుల్కల్ మండల కేంద్రం నుండి జోగిపేట డబుల్ రహదారి, రోడ్ల పైన రోడ్డు సైడ్ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, ప్రమాదాలు జరుగుతున్నాయి, వర్షం పడినప్పుడు రోడ్లపై ఉన్న గుంతల్లో, నీరు నిండి పోయి, ప్రమాదాలు జరిగిన సంఘటన ఎన్నో ఉన్నాయి, గతంలో కోడూరు,ఇసోజి , పేట గ్రామాల మధ్య, చాలా ప్రమాదాలు జరిగి, కొందరి ప్రాణాలు కూడా పోయాయి, ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా, రోడ్లపై గోతులను, మట్టితో పు దుస్తున్నారు, కానీ పరిష్కారం చేయడం లేదు, శాశ్వతమైన మంచి రోడ్డు లేకపోవడంతో, దాని ప్రభావం విద్యార్థులపై కూడా పడుతు వస్తుంది, ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి విద్యను అభ్యసించడానికి, వెళ్లే విద్యార్థులు, ఈ రోడ్ల పైన ప్రయాణం చేయాలంటేనే, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సినా పరిస్థితి వస్తుంది, బస్వాపూర్,ముదిమణికం తండా, మిన్పూర్,ఇటిక్యాల, పెద్దారెడ్డి పేట, మంతుర్, రాయపాడు, గంగోజిపేట, ఇలాంటి గ్రామాల్లో విద్యార్థులు, మరొక గ్రామానికి, చదువుకోడానికి వెళ్లాల్సి వస్తుంది, కనీసం సైకిళ్లపై కూడా రోడ్లపై ప్రయాణించలేని పరిస్థితి, అంతేకాకుండా అత్యవసర సమయాల్లో రోగులు, వైద్యుల కోసం, ఆసుపత్రికి వెళ్లాలంటే, సరైన సమయానికి వెళ్ళలేక, ప్రాణాలు వదులుకుంటున్న సంఘటనలు కూడా ఉన్నాయి, ఇదంతా ప్రభుత్వాలు చేస్తున్న తప్పదమే అన్నట్టుగా అద్దం పట్టినట్లుగా అర్థమవుతుంది, రోడ్లు వేయాలన్న మరమ్మతులు చేయాలన్న, దానికి మూలం కాంట్రాక్టర్, అయితే వీరు గతంలో వేసిన రోడ్లకు, గాని మరమతులకు, గాని నిధులను ప్రభుత్వం సక్రమంగా చెల్లించకపోవడంతో, కాంట్రాక్టర్, సైతం పనులు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు, పనులు చేసిన అధికారులు మాత్రం, సంవత్సరాలు గడుస్తున్న, నిధులు మంజూరు చేయడం లేదన్నకాంట్రాక్టర్లు ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి, దీంతో చేసేది లేక, రోడ్డు కాంట్రాక్టర్లు, పనులకు దూరంగా ఉంటున్నారు, మండల పరిధిలోని, పోచారం నుండి, బస్వాపూర్ చౌరస్తా వరకు, వేసిన బీటీ రోడ్డు మళ్లీ మొదటికే వచ్చింది, గత నెల రోజుల క్రితం వేసిన ఈ రోడ్డు కు ప్రభుత్వం సుమారు అక్షరాల, ఒక కోటి 50 లక్షల వరకు ఖర్చు చేసింది, రోడ్డు వేసిన ఆరు నెలలు , గడవక ముందే, రోడ్డంతా అస్తవ్యస్తమై ప్రయాణికులకు ప్రాణ సంఘటనగా మారింది, కాంట్రాక్టర్, చేసిన తప్పిదం వల్ల ప్రయాణికులకు నరకం కనబడుతుంది, ప్రభుత్వం ఓ పనినీ చేయగానే దానిని పర్యవేక్షించేందుకు, క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థ ఉన్నప్పటికీ, గాడి తప్పిపోయిదన్న, వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి, అందుకు పోచారం నుండి బస్వాపూర్ చౌరస్తా వరకు వేసిన రోడ్డు నిదర్శనం, ధనార్జనభేయంగా ప్రస్తుతం పనులు సాగుతూ ఉండడం మామూలె అయిపోయింది, ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డును పర్యవేక్షించి, పరిశీలించి, రోడ్డుకు మరమతులు చేయించి, ప్రజల ప్రాణాలు కాపాడుతారని, పలువురు గ్రామాల ప్రజలు, అధికారులను, కోరుతున్నారు......

# రఘునాథ్ పాలెం జడ్పిటిసి బరిలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నేతమొహమ్మద్ రసూల్(రఫీ)



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజాబలం)**ఖమ్మం జిల్లా రఘునా థపాలెం మండలం జడ్పిటిసి బరిలో గ్రామీణ వైద్యుడు మైనార్టీ నేత మహమ్మద్ రసూల్(రఫీ) బరిలో దిగేందుకు ఆసక్తి చూపు తున్నారు

రఘునాథపాలెం మండలాల గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తూ మండలంలో పలు గ్రామాలలో పరిచయం కలిగి ఉండటంతో పాటు బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు రఘునాథపాలెం మండలంలో కరోనా టైంలో మరియు వరదల టైంలో పలుసేవ కార్యక్రమాల సైతం నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీలో టికెట్ రాకున్నా ఈసారి రఘునాథపాలెం మండలం జడ్పిటిసి బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారు బిఆర్ఎస్ పార్టీ మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తుందని ప్రజలు కోరుకుంటున్నారు మహమ్మద్ రఫీ గతంలో ఖమ్మం ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు జడ్పిటిసిగా బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు. 24 గంటలలో, 20 ఆపరేషన్లు. వైద్యులను అభినందించిన సూపరిండెంట్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మరోసారి 24 గంటల్లో 20 వివిధ రకాల ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశారు వైద్యులు.

ఇందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్ల ద్వారా 9, కంటి ఆపరేషన్లు 4, జనరల్ సర్జరీలు 2, ఆర్థో ఆపరేషన్ 1, ఉన్నాయి. ఆపరేషన్లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, సోనీ, మాధవి, పిల్లల వైద్యులు సుభాషిని, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్, మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్, కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి, అనసూయ, బ్లోసం తోపాటు ఇందులో పాల్గొన్న ఇతర సిబ్బందిని వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

పేద ప్రజలకు రానున్న రోజుల్లో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో మరిన్ని వైద్య సేవలు అంకితభావంతో అందించాలని ఆయన తెలియజేశారు.



# రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే ఆందోళనలు తప్పవు. వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపి వేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసిన ఎక్కడ దైవ దర్శనాలు నిలిపివేసిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. భక్తులకు దైవదర్శనాలు నిలిపితే బిజెపి పార్టీ పక్షాన తీవ్ర నిరసనలు, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఏ హిందూ ఆలయాలలోనూ దర్గాలు ఉండవని, వేములవాడ ఆలయంలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన కోరారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ బృందం క్షేత్రస్థాయిలో భీమేశ్వరాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తుందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బిజెపి పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, కటకం శ్రీనివాస్, రేగుల రాజకుమార్, మామిళ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్లా కృష్ణ హరి, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలను నిలిపివేసిన, దర్గాను తొలగించకపోయిన తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

## వేములవాడ అర్బన్ బిజెపి మండలాధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం




ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు దైవదర్శనాలను నిలిపి వేస్తామని తెలపడం భక్తులకు రాజరాజేశ్వర స్వామిని దూరం చేయడమేనని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ అభివృద్ధికి అడ్డు కాదని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఎన్నో ఆలయాలను పునర్నిర్మించి భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్మించడం జరిగిందని అలాగే రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ, మరియు అభివృద్ధి పనులు కొనసాగిస్తూనే భక్తులకు దర్శనాలు జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని, అలాగే రాజన్న ఆలయంలో ఉన్న దర్గాను తొలగించాలని, దర్గాకు ప్రత్యేకంగా స్థలం కేటాయించి నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజన్న ఆలయంలో దర్శనాలను నిలిపివేసిన, దర్గాను తొలగించకపోయినా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హిందువులందరితో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకుల లింగంపల్లి శంకర్, జింక అనిల్, వేములవాడ అర్బన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్, సీనియర్ బిజెపి నాయకులు రేగుల పరుశురాం, గుండె చర్ల లక్ష్మణ్, పోచంపల్లి భాను, ఉపాధ్యక్షులు ఎర్ర గోక్కుల రమేష్, కార్యదర్శులు సంజీవరెడ్డి, చొక్కాల మధు, రెడ్డవేని శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె భాస్కర్ రెడ్డి, కంసాని రాము, గుగ్గిళ్ళ చిన్న, ముడికే శ్రీనివాస్, ఎర్రం లక్ష్మీనరసు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 08:** సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని చట్టం ద్వారా ప్రయోజనం పొందాలన్నదే సమాచార హక్కు చట్టంయొక్క ముఖ్య ఉద్దేశమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

సమాచార హక్కు చట్టం -2005 వారోత్సవాలలో భాగంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం -2005 పై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికగుప్తా లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం -2005 ఏర్పడి 20 సంవత్సరాలు అవుతున్నదని, ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు పరుస్తూ ప్రజలలో అవగహాన కల్పించేందుకు కమీషన్ అవగహాన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించిందని అన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలోఈ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాలలోఈ అవగహాన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియజేయడమే కాకుండా, ఈ చట్టాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తిఅవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కార్యాలయంలో ఎపిఐఓ, పిఐఓ, అప్పీలేట్ అథారిటిగా నియమిస్తూ,ఆర్టిఐ దరఖాస్తులను స్వీకరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ చట్టంలో తిరస్కరణలకు కూడా కారణాలు తెలిపే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఎపిఐఓ, పిఐఓ దరఖాస్తుదారునితో సానుకూల దృక్పధంతో వ్యవహరించాలని అవసరమైన మేరకు మార్గనిర్దేశం అందించి సానుకూలంగా స్పందిస్తూ సహాకరించాలన్నారు. ప్రతి డిపార్ట్ మెంట్ చేసే పనులు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అందుకు క్రియాశీలమైన సమాచారం ఇవ్వాలన్నారు. ఈ చట్టం అమలు ద్వారా అవినీతి తగ్గుతుందన్నారు.

అనంతరం జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకట్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమాచార హక్కు చట్టం -2005 పై ఎపిఐఓ, పిఐఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చట్టం పై ప్రజల సందేహాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి నివృత్తి చేసారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ,ఎఓరామ్మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎపిఐఓ, పిఐఓ, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ కార్యక్రమం అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 8:** జిల్లాలోని కూకట్పల్లి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ను డిఇఓ విజయ కుమారి తో కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా బుధవారం సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఈఓ మరియు సిహెచ్ఎం లకు నిర్వహిస్తున్న సపోర్టివ్ సూపర్వైజర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురద చల్లే ప్రయత్నం చేయకండి
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 08** పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన వాక్యాలను కొంతమంది కావాలని దురుద్దేశంతో వక్రీకరించి దుష్ప్రచారానికి వెనుకుండి ప్రోత్సహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి మీడియాతో అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ కు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా, రాష్ట్ర కాంగ్రెస్ లో క్రియాశీలకంగా ఉన్నవారు. వీరిద్దరూ మంచి స్నేహితులు ఆ సన్నిహితంతో సంభాషించుకోవడం తప్ప, తెలంగాణ రాష్ట్రంలో ఏ కులానికి, ఏ వర్గానికి కించపరిచే విధంగా మాట్లాడే వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ కాదు అని ఆయన స్పష్టం చేశారు. క్యాబినెట్ మంత్రులందరూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న క్రమంలో కొంతమంది ఉద్దేశపూర్వకంగా, బీసీ ఎస్సీ మైనారిటీ నాయకుల ఎదుగుదల ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, వారు తమ పద్ధతి మార్చుకోవాలని సూచించారు.

## తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టితీరుతాం: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్ తెలంగాణ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని కట్టి తీరుతామని మంత్రి ఉత్తమ్ తేల్చి చెప్పారు. రెండు అలైన్‌మెంట్లను పరిశీలిస్తున్నామని, ఈనెల 22 నాటికి ఒక దానిని ఖరారు చేస్తామన్నారు. మొదటి అలైన్‌మెంట్‌లో తుమ్మిడిహెట్టి-మైలారం 71.5 కి.మీ గ్రావిటీ కెనాల్, 14కి.మీ టన్నెల్ ద్వారా సుందిళ్లకు నీటి తరలింపు, రెండో దానిలో పంపింగ్ స్టేషన్‌తో ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించే ప్లాన్ ఉందని తెలిపారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులకు శివరాత్రి వరకు దర్శనాలు కల్పించాలి.

**కాంగ్రెస్ నాయకులు ఇకనైనా అబద్ధాలు మానుకోవాలి.**
**కాంగ్రెస్ అధికారం చేపట్టి 22 నెలలు గడుస్తుంది.**
**బి ఆర్ ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన జిల్లా టిఆర్ఎస్ శాఖ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. కేవలం ఎన్నికల హామీ కోసమే ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చారని పేర్కొన్నారు. వంద రోజులలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేశామని ఒప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ పార్టీకి సూటిగా ప్రశ్నించారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులతో వెళ్తామని ఆయన పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో వచ్చేది సమ్మక్క-సారక్క జాతర మరియు శివరాత్రి జాతర ఉన్నందున ఈ జాతర సందర్భంలో రాజన్న ఆలయానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూర్తుందని, పంతాలకు వెళ్లకుండా సమ్మక్క-సారక్క %ద% మహాశివరాత్రి జాతర అయ్యేవరకు రాజన్న ఆలయంలో భక్తులకు దైవ దర్శనం కల్పించాలని అని పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికై ఖర్చు ఎంత పెడుతున్నారో స్పష్టం చేయాలన్నారు.

ఆలయం మీ సొంత ఇల్లు కాదు, ప్రజలకు ఆలయ అభివృద్ధి వివరాలను వెల్లడించి, ఆలయ అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో రూపొందించిన చిత్రాలను అందరికీ తెలిసే విధంగా విడుదల చేయాలని చెల్మెడ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, సిరిసిల్ల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నేలకొండ అరుణ బిరాఘవరెడ్డి, బి ఆర్ ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ లు మున్సిపల్ మాజీ చైర్పర్సన్, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 8:** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య మరియుఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి ఆధ్వర్యంలో, జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ (%ఙఖీ%) సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు, ఏర్పాట్లు మరియు సమన్వయ చర్యలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమగ్రంగా చర్చించబడింది.

ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు (5,24,973 మంది) పిల్లలకు పోలియో మోతాదు ఇవ్వడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లాలో మొత్తం 1,125 పోలియో బూతులు, 31 మొబైల్ టీములు, మరియు 31 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగింది.

పల్స్ పోలియో కార్యక్రమం తేదీ 12-10-2025 న అన్ని బూత్‌లలో ప్రారంభించబడుతుంది. అనంతరం 13-10-2025 నుండి 15-10-2025 వరకు గృహ సందర్శనల ద్వారా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది.

జిల్లాలోని 0-5 సంవత్సరాల పిల్లలందరూ పోలియో మోతాదు తీసుకునేలా తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు కృషి చేయాలని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీ కౌశిక్, ప్రోగ్రాం అధికారులు డా. మహేశ్వరి, డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. సత్యవతి, అలాగే జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మెప్మా అధికారి మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం పై జమ్మికుంట దళితుల ఆగ్రహం
## అడ్లూరికి క్షేమాపణ చెప్పకుంటే హుజురాబాద్ లో తిరగనివ్వం

**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 8** గత రెండు రోజుల క్రితం ఒక మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై



దున్నపోతు అని చేసిన అనుచిత వ్యక్యలను వెంటనే వెనక్కి తీసుకొని సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ బే షరతుగా క్షేమాపణ చెప్పాలని జమ్మికుంట గాంధీ చౌరస్తాలో దళిత సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జి లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దళితులు అగ్రహానికి గురైతే ఎలా ఉంట్టుందో రానున్న రోజుల్లో చూస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే అడ్లూరి లక్ష్మణ్ కి బే షరతుగా క్షేమాపణ చెప్పాలని కోరడం జరిగింది. లేని పక్షంలో రానున్న రోజుల్లో హుజురాబాద్ లో మంత్రి ని అడుగడుగునా అడ్డుకోవడానికి దళిత సంఘాల నాయకులు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మోలుగు దిలీప్,అంబాలా ప్రభాకర్,మంద రాకేష్,కోలుగూరి నరేష్,రేణుకుంట్ల సాగర్, బండారి ప్రశాంత్,గంగరపు ప్రవీణ్,శాంతన్, ఎర్ర సతీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com